తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

ఎడిటర్: గడ్డం నాగరాజు గౌడ్

94949 23460



https://epaper.tharangalu.in

జాతీయ దిన పత్రిక

RNI. TELTEL / 2022 / 83463

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
శనివారం
08 ఆగస్టు 2026
సంపుటి 03
సంచిక 299
పేజీలు 8
వెల రూ.5.00

Published From : Hyderabad,Circulated:Telangana,Andhrapradesh

Epaper: www.tharangalu.in.com




## జీహెచ్ఎంసీ బరిలో బీజేపీ ఒంటరి పోరు!

- పొత్తులకు నో ఛాన్స్.. ప్రజల మద్దతే టార్గెట్
- తెలంగాణలో పార్టీ బలోపేతమే ప్రధాన అజెండా
- కాంగ్రెస్ పాలన వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని జాతీయ నాయకత్వం సూచన
- త్వరలో కీలక నేతల చేరికలు ..రామచందర్‌రావు వెల్లడి

న్యూఢిల్లీ, ఆగస్టు 7 (తరంగాలు ప్రతినిధి): రానున్న గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఒంటరిగానే పోటీ చేయనున్నట్లు ఆ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్‌రావు స్పష్టం చేశారు. తెలంగాణలో ఎలాంటి రాజకీయ పొత్తులు లేకుండానే ఎన్నికల బరిలోకి దిగుతామని వెల్లడించారు. ఢిల్లీలో బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్తో సమావేశమైన అనంతరం రామచందర్‌రావు మీడియాతో మాట్లాడారు. జీహెచ్ఎంసీ ఎన్నికలను పార్టీ అత్యంత ప్రతిష్టాత్మకంగా

➤ మిగతా 2వ పేజిలో..

## వరుణుడి కరుణ కోసం..
# సాగర్‌లో యాగం!

- ఈ నెల 10న నాగార్జునసాగర్‌లో ప్రత్యేక పూజలు
- పూర్ణాహుతిలో పాల్గొననున్న సీఎం రేవంత్ రెడ్డి
- కృష్ణా,గోదావరి పరవళ్లు తొక్కాలి.. చెరువులు, జలాశయాలు నిండాలి..
- రైతులకు సమృద్ధిగా పంటలు పండాలి అనే సంకల్పంతో ఈ నెల 10న వరుణ యాగం
- ఉత్తమ్ కుమార్ రెడ్డి సారథ్యంలో ఏర్పాట్లు..
- యాదగిరిగుట్ట అర్చకులు, వేదపండితుల ఆధ్వర్యంలో యాగ క్రతువులు




హైదరాబాద్, ఆగస్టు 7 (తరంగాలు ప్రతినిధి): రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి చెరువులు, కుంటలు, నదులు జల కళను సంతరించుకోవాలని ఆకాంక్షిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరుణ యాగం నిర్వహించేందుకు నిర్ణయించారు. ఈ నెల 10వ తేదీన నాగార్జునసాగర్ డ్యామ్ సమీపంలోని విజయవిహార్ ప్రాంగణంలో ఈ యాగాన్ని నిర్వహించనున్నారు.

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానానికి చెందిన అర్చకులు, వేదపండితులు, సిద్ధాంతులు నిర్ణయించిన శుభ ముహూర్తంలో

➤ మిగతా 2వ పేజిలో..



## బీజేపీ బలోపేతమే నా లక్ష్యం

- పార్టీ కోసం నిరంతరం శ్రమిస్తా.. ప్రజాసేవకు మరింత ప్రాధాన్యం
- జాతీయ ప్రధాన కార్యదర్శి బి.ఎల్. సంతోష్‌ను కలిసిన డా. వన్నాల వెంకటరమణ
- వాక్ ఫౌండేషన్ సేవలను వివరించిన రాష్ట్ర బీజేపీ అధికార ప్రతినిధి

న్యూఢిల్లీ, ఆగస్టు 7 (తరంగాలు): బీజేపీని తెలంగాణలో మరింత బలోపేతం చేయడంతో పాటు పార్టీ అప్పగించే ప్రతి బాధ్యతను అంకితభావంతో నిర్వహిస్తానని తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధికార ప్రతినిధి డా. వన్నాల వెంకటరమణ తెలిపారు. ఢిల్లీలోని బీజేపీ జాతీయ కార్యాలయంలో పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బి.ఎల్. సంతోష్ను డా. వన్నాల వెంకటరమణ, ఆయన తండ్రి, మాజీ శాసనసభ్యులు, జాతీయ కౌన్సిల్ సభ్యులు వన్నాల శ్రీరాములు

➤ మిగతా 2వ పేజిలో..



## 90 ఏళ్ల వృద్ధురాలి కోరిక నెరవేర్చిన సీఎం

➤ 2వ పేజిలో..

## ఏఐతో కొత్త వైరస్‌ల సృష్టి

- స్టాన్‌ఫోర్డ్ పరిశోధనకు ప్రపంచవ్యాప్త గుర్తింపు
- బ్యాక్టీరియాలపై పోరాటానికి కొత్త దారి
- భద్రతా ప్రమాణాలపై నిపుణుల చర్చ



అమెరికా, ఆగస్టు 7 (తరంగాలు) కృత్రిమ మేధ రంగంలో మరో కీలక ముందడుగు పడింది. అమెరికాలోని స్టాన్‌ఫోర్డ్ విశ్వవిద్యాలయం, ఆర్క్ ఇన్‌స్టిట్యూట్‌కు చెందిన శాస్త్రవేత్తలు ఏఐ సాయంతో ప్రకృతిలో ఇప్పటివరకు లేని కొత్త వైరస్‌లను రూపొందించి శాస్త్ర ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచారు. ఈ పరిశోధనలో రూపొందించిన వైరస్‌లలో 16 వైరస్‌లు ప్రయోగశాల పరీక్షల్లో విజయవంతంగా పనిచేయడం విశేషంగా మారింది. ఈ వైరస్‌లు మనుషులు, జంతువులు, మొక్కలకు ఎలాంటి హాని కలిగించకుండా కేవలం బ్యాక్టీరియాలపై మాత్రమే దాడి చేసే విధంగా రూపొందించబడ్డాయి. శాస్త్రవేత్తలు ఈ పరిశోధన కోసం 'ఈవో-1', 'ఈవో-2' పేర్లతో ప్రత్యేక కృత్రిమ మేధ

➤ మిగతా 2వ పేజిలో..

# నేతన్న బతికితేనే చేనేత బతుకుతుంది

- చేనేత సంక్షేమ పథకాలను పునరుద్ధరించాలి
- సీఎం రేవంత్‌కు కేటీఆర్ బహిరంగ లేఖ

హైదరాబాద్, ఆగస్టు 7 (తరంగాలు ప్రతినిధి): జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహిరంగ లేఖ రాశారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో చేనేత రంగం తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటోందని ఆరోపించారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వం అమలు చేసిన 'నేతన్న బీమా', 'నేతన్నకు చేయూత' తదితర సంక్షేమ పథకాలను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.

### 55 వేల మందికి రూ.5 లక్షల బీమా

కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రవ్యాప్తంగా 55 వేల మందికిపైగా చేనేత కార్మికులకు రూ.5 లక్షల జీవిత బీమా సౌకర్యం కల్పించామని కేటీఆర్ గుర్తు చేశారు. కార్మికుల పొదుపును ప్రోత్సహించేలా ప్రభుత్వం తన వాటాను భారీగా జమ చేసిన 'నేతన్నకు చేయూత' పథకం దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు.

### ప్రభుత్వ ఆర్డర్లతో ఉపాధి

చేనేత సహకార సంఘాలకు పావలా వడ్డీ రుణాలు, మార్కెటింగ్ రిబేట్లు, బతుకమ్మ చీరలు, ప్రభుత్వ పాఠశాలల యూనిఫారాల తయారీకి ప్రభుత్వ ఆర్డర్లు ఇవ్వడం ద్వారా వేలాది కుటుంబాలకు నిరంతర ఉపాధి లభించిందని

➤ మిగతా 4వ పేజిలో..



## ఏఐతో జీఎస్టీ వసూళ్లకు పదును

- ఆర్థిక వ్యవస్థ బలోపేతంపై సీఎం సమీక్ష
- పన్ను లీకేజీల అరికట్టడంపై దృష్టి
- అరవింద్ సుబ్రమణియన్‌తో విస్తృత చర్చలు

➤ ఇ-2వ పేజిలో..

## వరుణుడి కరుణ కోసం.. సాగర్‌లో యాగం!

యాగ క్రతువులు కొనసాగనున్నాయి. దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ కార్యక్రమానికి సంబంధించి అధికారులు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు.

### కృష్ణా, గోదావరి నదులు పరవళ్లు తొక్కాలి..

రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు తొలగి కృష్ణా, గోదావరి నదులు సమృద్ధిగా ప్రవహించాలని, చెరువులు, జలాశయాలు నిండాలని, రైతులకు సమృద్ధిగా పంటలు పండాలని సంకల్పిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. వ్యవసాయ రంగానికి మేలు జరగడంతో పాటు రాష్ట్ర ప్రజలకు సుఖసంతోషాలు, పాడిపంటల సమృద్ధి కలగాలని ప్రార్థనలు చేయనున్నారు.

ఉత్తమ్ కుమార్ రెడ్డి సారథ్యంలో ఏర్పాట్లు

రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సారథ్యంలో యాగ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. యాగం విజయవంతంగా నిర్వహించేందుకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో ఏర్పాట్లను పూర్తి చేస్తున్నారు.

### పూర్ణాహుతిలో సీఎం రేవంత్

యాగ క్రతువులు పూర్తయిన అనంతరం నిర్వహించే మహత్తర పూర్ణాహుతి కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొననున్నారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం, వ్యవసాయ రంగ అభివృద్ధి, పాడిపంటల సమృద్ధి, జలవనరులు అభివృద్ధి చెందాలనే సంకల్పంతో ఈ ప్రత్యేక వరుణ యాగాన్ని నిర్వహిస్తున్నట్లు అధికార వర్గాలు వెల్లడించాయి.

## బీజేపీ బలోపేతమే నా లక్ష్యం

మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్ర పార్టీలో తనకు అవకాశం కల్పించిన రాష్ట్ర, జాతీయ పార్టీ నాయకత్వానికి డా. వన్నాల వెంకటరమణ కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ భవిష్యత్తులో పార్టీ బలోపేతం కోసం నిరంతరం కష్టపడతానని బి.ఎల్. సంతోష్‌కు తెలిపారు. పార్టీ శ్రేయస్సు, ప్రజా సేవే లక్ష్యంగా పనిచేస్తానని స్పష్టం చేశారు.

### పేదలు,విద్యార్థులకు అండగా వాక్ ఫౌండేషన్

డా. వన్నాల వెంకటరమణ ఆధ్వర్యంలో వాక్ ఫౌండేషన్ ద్వారా కొనసాగుతున్న సామాజిక సేవా కార్యక్రమాలను బి.ఎల్. సంతోష్‌కు వివరించారు. పేద కుటుంబాలకు నిరంతరం బియ్యం పంపిణీ చేయడంతో పాటు నిరుపేద విద్యార్థుల పాఠశాల, కళాశాల ఫీజులు చెల్లించడం, ఇతర సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ప్రజా సేవలో భాగంగా చేపడుతున్న కార్యక్రమాలను మరింత విస్తృతం చేస్తూ సమాజంలోని పేదలు, విద్యార్థులకు అండగా నిలుస్తామని డా. వన్నాల వెంకటరమణ పేర్కొన్నారు.

## 90 ఏళ్ల వృద్ధురాలి కోరిక నెరవేర్చిన సీఎం

- సామాజిక మాధ్యమం ద్వారా చేరిన విజ్ఞప్తి
- చీరాల పర్యటనలో ఆప్యాయంగా పలకరింపు
- పుష్పావతితో ప్రత్యేకంగా భేటీ అయిన చంద్రబాబు

చీరాల, ఆగస్టు 7 తనను ఒక్కసారి కలవాలనే 90 ఏళ్ల వృద్ధురాలి చిరకాల ఆకాంక్షను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నెరవేర్చారు. బాపట్ల జిల్లా చీరాలకు చెందిన పుష్పావతి అనే వృద్ధురాలు ముఖ్యమంత్రిని కలవాలనే తన కోరికను సామాజిక మాధ్యమాల ద్వారా వ్యక్తం చేయగా, ఆ విషయాన్ని గమనించిన ముఖ్యమంత్రి ప్రత్యేకంగా స్పందించారు. చీరాల పర్యటనకు వస్తున్న సందర్భంగా అక్కడే కలుసుకోవచ్చని పుష్పావతికి ముఖ్యమంత్రి ప్రత్యేక సందేశం పంపించారు. దీంతో వృద్ధురాలి కోరిక నెరవేరే అవకాశం కలగగా, ఆమె కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సంఘటన స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.

శుక్రవారం చీరాల పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి పుష్పావతిని ఆప్యాయంగా పలకరించారు. ఆమె ఆరోగ్యం, యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. వృద్ధురాలితో కొద్దిసేపు ముచ్చటించి ఆమెతో కలిసి ఫోటో కూడా దిగారు. ముఖ్యమంత్రి తన కోరికను గౌరవించి ప్రత్యేకంగా కలుసుకోవడం పట్ల పుష్పావతి ఆనందం వ్యక్తం చేశారు. తన జీవితంలో ఇది మరపురాని క్షణమని పేర్కొన్నట్లు సమాచారం. ముఖ్యమంత్రిని ప్రత్యక్షంగా చూడాలని చాలా కాలంగా ఎదురుచూస్తున్నానని ఆమె తెలిపినట్లు కుటుంబ సభ్యులు వెల్లడించారు. ప్రజలతో ప్రత్యక్ష అనుబంధాన్ని కొనసాగించడంలో భాగంగానే ముఖ్యమంత్రి ఈ చర్య తీసుకున్నారని అధికార వర్గాలు పేర్కొన్నాయి. ప్రజల నుంచి వచ్చే అభిప్రాయాలు, విజ్ఞప్తులను ప్రభుత్వం ఎప్పటికప్పుడు గమనిస్తోందని తెలిపారు. ఈ సంఘటన సామాజిక మాధ్యమాల్లో కూడా విస్తృతంగా చర్చకు దారితీసింది. వృద్ధురాలి ఆకాంక్షను గౌరవించి నెరవేర్చిన ముఖ్యమంత్రి తీరుపై పలువురు ప్రశంసలు వ్యక్తం చేశారు. ప్రజలతో మమేకమవుతూ వారి భావోద్వేగాలకు విలువ ఇవ్వడం మంచి పరిణామమని అభిప్రాయపడ్డారు.

## ఏఐతో కొత్త వైరస్‌ల సృష్టి

నమూనాలను వినియోగించారు. సాధారణంగా భాషా నమూనాలు పదాల క్రమాన్ని అంచనా వేసినట్లే, ఈ వ్యవస్థలు డీఎన్ఏలోని జన్యు అక్షరాల క్రమాన్ని అంచనా వేసి కొత్త వైరస్‌ల నిర్మాణాలను రూపొందించాయి. లక్షలాది జన్యు సమాచార నమూనాలను విశ్లేషించిన అనంతరం పూర్తిగా కొత్త వైరస్‌ల రూపకల్పన సాధ్యమైందని పరిశోధకులు వెల్లడించారు. ఏఐ రూపొందించిన లక్షల వైరస్ నమూనాల్లో సుమారు 300 నమూనాలను ఎంపిక చేసి ప్రయోగశాలలో తయారు చేశారు. అనంతరం వాటిని వివిధ రకాల బ్యాక్టీరియాలపై పరీక్షించారు. ఈ పరీక్షల్లో 16 వైరస్‌లు సమర్థవంతంగా పనిచేసి తమ సామర్థ్యాన్ని నిరూపించాయి. కొన్ని వైరస్‌లు సహజసిద్ధంగా ఉండే వైరస్‌ల కంటే వేగంగా అభివృద్ధి చెందగా, మరికొన్ని సాధారణ వైరస్‌లకు నిరోధక శక్తి పెంచుకున్న ఈ.కోలై వంటి బ్యాక్టీరియాలను కూడా విజయవంతంగా నాశనం చేశాయి. ప్రపంచవ్యాప్తంగా యాంటీబయోటిక్స్‌కు లొంగని బ్యాక్టీరియా సమస్య పెరుగుతున్న నేపథ్యంలో ఈ పరిశోధనకు ప్రత్యేక ప్రాధాన్యత ఏర్పడింది. భవిష్యత్తులో అవసరానికి అనుగుణంగా నిర్దిష్ట బ్యాక్టీరియాలను లక్ష్యంగా చేసుకుని కొత్త వైరస్‌లను రూపొందించే అవకాశం ఉందని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. దీంతో ప్రస్తుతం చికిత్సకు సవాలుగా మారుతున్న అనేక బ్యాక్టీరియా సంబంధిత వ్యాధులను ఎదుర్కొనే కొత్త మార్గాలు అందుబాటులోకి రావచ్చని అంచనా వేస్తున్నారు.

అయితే ఈ సాంకేతికత విజయంతో పాటు కొన్ని ఆందోళనలు కూడా వ్యక్తమవుతున్నాయి. వైరస్‌ల జన్యు నిర్మాణాన్ని కృత్రిమ మేధతో రూపొందించే సామర్థ్యం పెరుగుతున్న నేపథ్యంలో భవిష్యత్తులో దుర్వినియోగ అవకాశాలను పూర్తిగా కొట్టిపారేయలేమని పలువురు నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ రంగంలో స్పష్టమైన అంతర్జాతీయ నియంత్రణలు, భద్రతా ప్రమాణాలు అవసరమని వారు సూచిస్తున్నారు. ప్రస్తుతం నిర్వహించిన పరిశోధనలో మనుషులు, జంతువులు లేదా మొక్కలకు సోకే వైరస్‌ల సమాచారాన్ని వినియోగించలేదని పరిశోధకులు స్పష్టం చేశారు. అన్ని ప్రయోగాలను కఠిన భద్రతా ప్రమాణాల మధ్య నిర్వహించినట్లు వెల్లడించారు. ఈ పరిశోధన ఫలితాలు ప్రముఖ శాస్త్రీయ పత్రిక 'సైన్స్'లో ప్రచురితమవడంతో ప్రపంచ శాస్త్రవేత్తల దృష్టిని ఆకర్షించాయి. వైద్యరంగంలో విప్లవాత్మక మార్పులకు దారితీయగల ఈ సాంకేతికత భవిష్యత్తులో మరిన్ని కొత్త అవకాశాలకు మార్గం సుగమం చేస్తుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

# జీహెచ్‌ఎంసీ బరిలో బీజేపీ ఒంటరి పోరు!

తీసుకుంటోందని, స్వతంత్రంగా పోటీ చేసి ప్రజల మద్దతు పొందడమే లక్ష్యమని తెలిపారు. రాష్ట్ర బీజేపీలో ఎలాంటి విభేదాలు లేవని, కేవలం అభిప్రాయ భేదాలు మాత్రమే ఉన్నాయని పేర్కొన్నారు. పార్టీ బలోపేతానికి నాయకులంతా సమిష్టిగా కృషి చేస్తున్నారని, సరైన సమయంలో పలువురు కీలక నేతలు బీజేపీలో చేరనున్నారని తెలిపారు.

### అవినీతి,పాలనా వైఫల్యాలపై పోరాటం

తెలంగాణ ప్రభుత్వంలో పెరుగుతున్న అవినీతి, పాలనా వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని జాతీయ నాయకత్వం సూచించినట్లు రామచందర్‌రావు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీల అమలు తీరుపై ప్రజలకు వాస్తవాలను వివరించనున్నట్లు చెప్పారు.

### ఎంపీలు, ఎమ్మెల్యేలతో ప్రత్యేక సమావేశం

అసెంబ్లీ సమావేశాల అనంతరం పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలతో ప్రత్యేక సమావేశం నిర్వహించి భవిష్యత్ కార్యాచరణపై చర్చించనున్నట్లు వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని మండలాల్లో పార్టీని సంస్థాగతంగా మరింత బలోపేతం చేసేందుకు చర్యలు చేపడుతున్నామని చెప్పారు.

### డబుల్ ఇంజిన్ సర్కారే లక్ష్యం

ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో తెలంగాణలో డబుల్ ఇంజిన్ ప్రభుత్వం ఏర్పాటు చేయడమే బీజేపీ ప్రధాన లక్ష్యమని రామచందర్‌రావు పునరుద్ఘాటించారు. రానున్న జీహెచ్‌ఎంసీ ఎన్నికలు రాష్ట్రంలో బీజేపీ బలాన్ని చాటిచెప్పే కీలక మైలురాయిగా నిలుస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు.

## నేతన్న బతికితేనే చేనేత బతుకుతుంది

పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ పథకాలను నిలిపివేసి చేనేత రంగాన్ని నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు.

### హామీల అమలేది?

ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన చేనేత భరోసా కింద ప్రతి ఏడాది రూ. 18 వేల ఆర్థిక సాయం, అనుబంధ కార్మికులకు రూ. 6 వేల సహాయం, వ్యక్తిగత రుణమాఫీ, సహకార సంఘాల రుణమాఫీ, జీఎస్టీ భారం భరించడం వంటి హామీలను వెంటనే అమలు చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. రెండున్నరేళ్లు గడిచినా నేతన్నల జీవితాల్లో మార్పు కనిపించడం లేదన్నారు.

### కేంద్రంపైనా విమర్శలు

చేనేత రంగంపై కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కూడా అన్యాయం చేసిందని కేటీఆర్ ఆరోపించారు. ఆల్ ఇండియా హ్యాండ్లూమ్ బోర్డు, హ్యాండీక్రాఫ్ట్స్ బోర్డు, పవర్‌లూమ్ బోర్డుల రద్దు, పలు సంక్షేమ పథకాల నిలిపివేత, చేనేత ఉత్పత్తులపై 5 శాతం జీఎస్టీ వంటి నిర్ణయాలు రంగంపై ప్రభావం చూపాయని పేర్కొన్నారు.

బకాయిలు విడుదల చేసి, గతంలో అమలు చేసిన చేనేత సంక్షేమ పథకాలన్నింటినీ పునరుద్ధరించాలని కేటీఆర్ ప్రభుత్వాన్ని కోరారు. చేనేత భరోసా, రుణమాఫీ, జీఎస్టీ రీయింబర్స్‌మెంట్ వంటి ఎన్నికల హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. "నేతన్న బతికితేనే చేనేత బతుకుతుంది.. చేనేత బతికితేనే మన సంస్కృతి, స్వాభిమానం సజీవంగా ఉంటాయి" అని కేటీఆర్ పేర్కొన్నారు.

## ముంబై ఇండియన్స్‌కు సూర్యకుమార్ గుడ్ బై!

ముంబై ఇండియన్స్ స్టార్ ప్లేయర్ సూర్యకుమార్ యాదవ్ ఆ జట్టు వీడేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఐపీఎల్ 2027 సీజన్‌కు ముందే అతను జట్టు నుంచి తప్పుకోనున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇప్పటికే ఆ జట్టు కెప్టెన్ హార్దిక్ పాండ్యా.. టీమ్‌లో కొనసాగలేనని సమాచార మిచ్చినట్లు వార్తలు వచ్చాయి. హార్దిక్ పాండ్యాను ఇతర జట్టుకు ట్రేడింగ్ చేసి తమకు కావాల్సిన ఆటగాళ్లను తీసుకోవాలనే యోచనలో ముంబై ఇండియన్స్ ఉంది. ఇప్పటికే సీఎస్‌కే, కేకేఆర్, సన్‌రైజర్స్ హైదరాబాద్, పంజాబ్ కింగ్స్, లక్నో సూపర్ జెయింట్స్‌తో హార్దిక్ పాండ్యా ట్రేడ్ డీల్‌కు సంబంధించి ముంబై ఇండియన్స్ సంప్రదింపులు జరిపినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే హార్దిక్ పాండ్యా ట్రేడ్ డీల్ వ్యవహారం తీవ్ర చర్చనీయాంశ మైంది. ఇది ఇలా ఉండగానే సూర్యకుమార్ యాదవ్ ట్రేడ్ డీల్ వార్తలు కూడా తెరపైకి వచ్చాయి. ముంబై ఇండియన్స్ జట్టులో కొనసాగేందుకు సూర్యకుమార్ యాదవ్ సుముఖంగా లేదని, అతన్ని లక్నో సూపర్ జెయింట్స్‌కు ట్రేడ్ చేసేందుకు ప్రయత్నాలు జరిగాయని తెలుస్తోంది. అయితే లక్నో జట్టులో చేరేందుకు సూర్య విముఖత చూపినట్లు సమాచారం. ముంబై ఇండియన్స్ నుంచి అతని నిష్క్రమణ ఖాయమైనప్పటికీ.. అతను ఏ జట్టులో చేరుతాడనేది ఇంకా అధికారికంగా ప్రకటించలేదు. ఐపీఎల్ 2026 సీజన్‌లో ముంబై ఇండియన్స్ పేలవ ప్రదర్శన కనబర్చింది. 14 మ్యాచ్‌ల్లో పదింటిలో ఓడి పాయింట్స్ టేబుల్‌లో 9వ స్థానంలో నిలిచింది. సూర్యకుమార్ యాదవ్ తీవ్రంగా నిరాశపర్చాడు. ఐపీఎల్ 2025 సీజన్‌లో 16 మ్యాచ్‌ల్లో 717 పరుగులు చేసిన సూర్య.. 2026 సీజన్‌లో మాత్రం 13 మ్యాచ్‌ల్లో 2 హాఫ్ సెంచరీలతో 270 పరుగులే చేశాడు. అతని పేలవ ఫామ్ ముంబై విజయవకాశాలను దెబ్బతీసింది. ఈ నేపథ్యంలోనే సూర్యతో పాటు పలువురు కీలక ఆటగాళ్లను తొలగించాలని ముంబై మేనేజ్‌మెంట్ నిర్ణయించింది. హార్దిక్ పాండ్యాను కోల్‌కతా నైట్‌రైడర్స్‌కు ట్రేడ్ చేసేందుకు చర్చలు జరుగుతుండగా.. సూర్య ట్రేడ్ డీల్‌పై క్లారిటీ లేదు. అయితే సూర్య నిష్క్రమణపై ముంబై ఇండియన్స్ అధికారిక ప్రకటన చేయాల్సి ఉంది. పేలవ బ్యాటింగ్ ప్రదర్శనతో సూర్య.. టీమిండియా టీ20 కెప్టెన్సీతో పాటు జట్టులో కూడా చోటు కోల్పోయాడు.

### సన్‌రైజర్స్ ఆటగాళ్లపై ముంబై ఇండియన్స్ కన్ను!

ఐపీఎల్ 2026 సీజన్‌లో ముంబై ఇండియన్స్ అంచనాలను అందు కోలేకపోయింది. టైటిల్ ఫేవరేట్‌గా బరిలోకి దిగిన ముంబై ఇండియన్స్ 14 మ్యాచ్‌ల్లో పదింటిలో ఓడి తీవ్రంగా నిరాశపర్చింది. దాంతో పాయింట్స్ టేబుల్‌లో 9వ స్థానంతో సరిపెట్టుకుంది. ఐదు సార్లు ఛాంపియన్ అయిన ముంబై ఇండియన్స్‌కు ఇది ఏ మాత్రం ఆమోదయోగ్యమైన ప్రదర్శన కాదు. జట్టు నిండా స్టార్లు ఉన్నా అంచనాలకు తగ్గట్లు రాణించలేకపోయింది. బ్యాటింగ్‌తో పాటు బౌలింగ్ వైఫల్యం ముంబై పతనాన్ని శాసించింది. ఈ ఘోర పరాజ యాన్ని సీరియస్‌గా తీసుకున్న ముంబై ఇండియన్స్.. వచ్చే సీజన్‌లో టైటిల్ గెలవడమే లక్ష్యంగా జట్టును సిద్ధం చేస్తోంది. జట్టును వీడాలని నిర్ణయించుకున్న కెప్టెన్ హార్దిక్ పాండ్యాను అడ్డు పెట్టుకొని తమకు కావాల్సిన ఆటగాళ్లను ఇతర జట్ల నుంచి ట్రేడ్ చేసుకునేందుకు ప్రయత్నిస్తోంది. ముఖ్యంగా సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుకు చెందిన ఇషాన్ కిషన్, శివాంగ్ కుమార్ లేదా దేశీయ పేసర్, ఒక ఓవర్‌సీస్ పేసర్‌ను జట్టులోకి తెచ్చుకునేందుకు ప్రయత్నాలు మొదలు పెట్టినట్లు ప్రచారం జరుగుతోంది. టీమిండియా మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ ఈ ట్రేడ్ డీల్ గురించి తన యూట్యూబ్ ఛానెల్ వేదికగా చెప్పడం తీవ్ర చర్చనీయాంశమైంది. 'సీఎస్‌కే, కేకేఆర్ కాకుండా ముంబై ఇండియన్స్ ఇతర జట్ల వైపు కూడా చూడవచ్చుహార్దిక్ పాండ్యాకు బదులుగా ఒక భారతీయ బ్యాటర్, ఒక విదేశీ/భారతీయ బౌలర్ కోసం సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో ముంబై డీల్‌కు ప్రయత్నించవచ్చు. గతంలో ముంబై ఆటగాడిగా ఉన్నఇషాన్ కిషన్‌ను హార్దిక్ పాండ్యాకు బదులుగా వారు అడగవచ్చు. ఇషాన్ కిషన్, శివాంగ్ కుమార్ లాంటి ఆటగాడు వస్తే హార్దిక్ పాండ్యాకు సమాన విలువ లభిస్తుంది.'అని అశ్విన్ పేర్కొన్నాడు. అయితే అశ్విన్ చెప్పిన మాటలు వాస్తవమేనని పలువురు క్రికెట్ పండిట్స్ అభిప్రాయపడు తున్నారు. ప్రస్తుతం ముంబై ఇండియన్స్‌కు ఇషాన్ కిషన్ వంటి ఇండియన్ టాపార్డర్ బ్యాటర్ అవసరం ఉంది. అలాగే శివాంగ్ కుమార్ వంటి స్పిన్నర్‌తో పాటు ఓవర్‌సీస్ పేసర్, ఇండియన్ పేసర్ కూడా కావాలి. హార్దిక్ పాండ్యాను అడ్డు పెట్టి తమకు కావాల్సిన ఆటగాళ్ల కోసం ముంబై.. సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో సంప్రదింపులు జరపవచ్చు. అంతేకాకుండా ఇషాన్ కిషన్ గతంలో ముంబై ఇండియన్స్‌కు మెరుగ్గా ఆడాడు.

## ఏఐతో జీఎస్టీ వసూళ్లకు పదును

హైదరాబాద్, ఆగస్టు 7 తెలంగాణ ఆర్థిక వ్యవస్థ వేగంగా విస్తరిస్తున్న నేపథ్యంలో రాష్ట్రంలో జీఎస్టీ ఆదాయాన్ని పెంచేందుకు కృత్రిమ మేధ (ఏఐ) సాంకేతికతను వినియోగించడం, పన్ను వ్యవస్థను మరింత పటిష్టం చేయడంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఎంసీఆర్ హెచ్‌ఆర్‌డీ బోధి పెవిలియన్‌లో ప్రముఖ ఆర్థికవేత్త అరవింద్ సుబ్రమణియన్‌తో పాటు ఉన్నతాధికారులతో సమావేశమై పలు అంశాలపై చర్చించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని మరింత మెరుగుపరిచేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్లాల్సిన అవసరాన్ని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ప్రస్తావించారు. ముఖ్యంగా జీఎస్టీ, ఎక్సైజ్ శాఖల్లో చేపట్టాల్సిన సంస్కరణలు, ఆదాయ వనరుల పెంపు, పన్ను ఎగవేత నియంత్రణకు సంబంధించిన అంశాలపై విస్తృతంగా చర్చలు జరిగాయి.

జీఎస్టీ అధికారులకు ఏఐ ఆధారిత సమాచార వ్యవస్థను అందుబాటులోకి తీసుకురావాలని సమావేశంలో నిర్ణయించారు. దీనివల్ల పన్ను వసూళ్ల ప్రక్రియ మరింత సమర్థవంతంగా మారడంతో పాటు వ్యాపారాలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సులభతర వాణిజ్యానికి కూడా తోడ్పాటు అందుతుందని అరవింద్ సుబ్రమణియన్ సూచించారు. పన్నుల లీకేజీలను అరికట్టేందుకు శాఖల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ముఖ్యంగా భవన నిర్మాణ రంగంలో మున్సిపల్, రెరా, పంచాయతీరాజ్, విద్యుత్, ఆర్థిక, వాణిజ్య పన్నుల శాఖల సమాచారాన్ని ఏఐ సాయంతో అనుసంధానం చేసి పర్యవేక్షణ వ్యవస్థను ఏర్పాటు చేయాలని సూచించారు. భారీ భవనాలు, కాంట్రాక్టు పనులకు అనుమతులు మంజూరు చేసే దశలోనే నిర్మాణ సామగ్రి అవసరాలు, పన్నుల అంచనాలను నమోదు చేయాలని సీఎం పేర్కొన్నారు. అలాగే మీసేవా, ఆరోగ్యశ్రీ, ముఖ్యమంత్రి సహాయ నిధి వంటి పథకాల సమాచారాన్ని సమీకృతం చేయడం ద్వారా పరిపాలనలో మరింత పారదర్శకత, సమర్థత సాధించవచ్చని అభిప్రాయపడ్డారు. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి సలహాదారు కె. రామకృష్ణారావు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, వాణిజ్య పన్నుల శాఖ కార్యదర్శి రఘునందన్‌రావు, ఎక్సైజ్ కమిషనర్ సీహెచ్ హరికిరణ్‌తో పాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. రాష్ట్ర ఖజానాకు ఆదాయం పెంచడంతో పాటు డిజిటల్ పరిపాలనను మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా ఈ చర్యలు చేపడుతున్నట్లు అధికారులు తెలిపారు.

## వామప్ మ్యాచ్‌లో తేలిపోయిన భారత బౌలర్లు!

శ్రీలంకతో రెండు టెస్ట్‌ల సిరీస్‌కు సన్నాహకంగా సాగుతున్న వామప్ మ్యాచ్‌లో భారత బౌలర్లు తేలిపోయారు. బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉన్న వికెట్‌పై శ్రీలంక ఎలెవన్ బ్యాటర్లు అద్భుతమైన బ్యాటింగ్‌తో భారీ స్కోర్ నమోదు చేశారు. ముందుగా బ్యాటింగ్ చేసిన శ్రీలంక ఎలెవన్ తొలి రోజు ఆట ముగిసే సమయానికి తొలి ఇన్నింగ్స్‌లో 8 వికెట్లకు 363 పరుగులు చేసింది. నిషాన్ ఫెర్నాండో(65 బంతుల్లో 11 ఫోర్లు, సిక్స్‌తో 66), రావిందు రసంతా(143 బంతుల్లో 6 ఫోర్లు, సిక్స్‌తో 71), కెప్టెన్ సోనాల్ దినుషా(72 బంతుల్లో 5 ఫోర్లు, సిక్స్‌తో 52) హాఫ్ సెంచరీలతో రాణించారు. భారత బౌలర్లలో రవీంద్ర జడేజా(2/64), కుల్దీప్ యాదవ్(2/76), మానవ్ సుతార్(2/33) రెండేసి వికెట్లు తీయగా.. మహమ్మద్ సిరాజ్, ప్రసిధ్ కృష్ణ, యువ బౌలర్ సరాన్ష్ జైన్ ఒక్క వికెట్ తీయలేకపోయారు. జస్‌ప్రీత్ బుమ్రా స్థానంలో జట్టులోకి వచ్చిన అకిబ్ నబీకి బౌలింగ్ చేసే అవకాశం ఇవ్వలేదు. భారత పేలవ ఫీల్డింగ్ కూడా శ్రీలంక బ్యాటర్లకు కలిసొచ్చింది. పలు క్యాచ్ డ్రాప్‌లతో శ్రీలంక బ్యాటర్లు ఔటయ్యే ప్రమాదం నుంచి తప్పించుకున్నారు. ఈ మ్యాచ్‌లో టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన శ్రీలంక బ్యాటర్లను భారత బౌలర్లు ఇబ్బంది పెట్టలేకపోయారు. పూర్తిగా గ్రీనీష్ వికెట్‌పై సిరాజ్, ప్రసిధ్ కృష్ణ ప్రభావం చూపలేకపోయారు. దాంతో తొలి సెషన్‌లో శ్రీలంక బ్యాటర్లు పూర్తి ఆధిపత్యం చెలాయించారు. వన్డే తరహా బ్యాటింగ్‌తో చెలరేగిన ఓపెనర్ నిషాన్ ఫెర్నాండో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. సెంచరీ దిశగా సాగిన అతన్ని కేఎల్ రాహుల్ రనౌట్ చేశాడు. దాంతో తొలి వికెట్‌కు నమోదైన 110 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. తొలి సెషన్ ముగిసేసరికి శ్రీలంక ఎలెవన్ వికెట్ నష్టానికి 138 పరుగులు చేసింది. రెండో సెషన్‌లోనూ శ్రీలంక బ్యాటర్లు చెలరేగారు. రావిందు రసంతా(71) హాఫ్ సెంచరీ పూర్తి చేసుకోగా.. పాసిందు సూరియాబండార రెండో వికెట్‌కు 61 పరుగుల భాగస్వామ్యాన్ని అందించాడు. అతన్ని జడేజా క్లీన్ బౌల్డ్ చేశాడు. సెంచరీ దిశగా సాగిన రావిందు రసంతాను మానవ్ సుతార్ క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చాడు. పవన్ రత్నాయకే(39)ను గుర్నూర్ బ్రార్ ఔట్ చేయడంతో శ్రీలంక 246/4తో రెండో సెషన్‌ను ముగించింది. ఈ సెషన్‌లో ఇరు జట్లు సమంగా నిలిచాయి. మూడో సెషన్‌లో భారత స్పిన్నర్లు చెలరేగారు. కెప్టెన్ సోనాల్ దినుషా(52) హాఫ్ సెంచరీతో రాణించినా.. మిగతా బ్యాటర్లను పెవిలియన్‌కు చేర్చారు. అహన్ విక్రమసింఘే(31), అంజాలా బండార(13)ను కుల్దీప్ యాదవ్ ఔట్ చేయగా.. రమేష్ మెండీస్(32)ను జడేజా క్యాచ్ ఔట్ చేశాడు. సోనాల్ దినుషాను మానవ్ సుతార్ ఔట్ చేయగా.. దిలుమ్ సుదీర, కేశర నువాంత మరో వికెట్ పడకుండా తొలి రోజు ఆటను ముగించారు.


# ఘనంగా కుంభం కీర్తి రెడ్డి జన్మదిన వేడుకలు




**యాదాద్రి భువనగిరి జిల్లా ఆర్ సి ఆగస్టు 7 తరంగాలు**
వలిగొండ మండల సహాయ కార్యదర్శి కేంద్రంలో శుక్రవారం
భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కూతురు కాంగ్రెస్ పార్టీ నాయకురాలు కుంభం కీర్తి రెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం వలిగొండ మండల కేంద్రంలో యువజన కాంగ్రెస్ నాయకుడు బత్తిని నాగేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.మెయిన్ రోడ్డు పక్కన పెద్ద ఎత్తున కుంభం కీర్తి రెడ్డి ఫ్లెక్సీని ఏర్పాటు చేసి కేకు కట్ చేసిన అనంతరం ప్రజలకు పండ్లు బ్రెడ్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నగేష్ గౌడ్ మాట్లాడుతూ యువ నాయకురాలు కీర్తి రెడ్డి ఇలాంటి జన్మదిన వేడుకలు ఎల్లప్పుడు జరుపుకోవాలని ఆకాంక్షించారు. నియోజకవర్గప్రజలలో మంచి పేరు ఉండి దూసుకుపోతున్న కీర్తి రెడ్డి రాజకీయాలలో రాణించి ఉన్నత పదవులను పొందాలని నాగేష్ అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తిని సహదేవ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి సింగల్ విండో చైర్మన్ గరిసె రవి వైస్ చైర్మన్ జంగారెడ్డి వలిగొండ ఉప సర్పంచ్ మలుగ మాధవి వెంకటేష్ నాయకులు పలుసం సతీష్ గౌడ్ కొండూరు భాస్కర్ గంగాపురం సతీష్ గౌడ్ సామ రామ్ రెడ్డివలిగొండ పట్టణ అధ్యక్షుడు పోలేపాక జానకి రాములు గంగ దారి రాములు బత్తిని లింగయ్య పబ్బు సురేందర్ కాసుల వెంకన్నకొండూరు సాయి ఎమ్మె లింగస్వామి రాపోలు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# ప్రజాసేవే పరమావధిగా ఆపదలో అండగా బీర్ల అనిత





**యాదాద్రి భువనగిరి జిల్లా ఆర్సి ఆగస్టు 7 తరంగాలు**
బీర్ల ఫౌండేషన్ చైర్‌పర్సన్ బీర్ల అనిత జన్మదినం సందర్భంగా ప్రత్యేక కథనం
ఆలేరు: ప్రజల కష్టాలను తన కష్టాలుగా భావిస్తూ, ఆపదలో ఉన్న వారికి అండగా నిలుస్తూ, నిరుపేద కుటుంబాలకు భరోసా కల్పిస్తూ సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్న బీర్ల ఫౌండేషన్ చైర్‌పర్సన్ బీర్ల అనిత జన్మదినం సందర్భంగా ఆమె సేవలను గుర్తు చేసుకుంటూ ప్రత్యేక కథనం.
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య గారి సతీమణిగా, బీర్ల ఫౌండేషన్ చైర్‌పర్సన్‌గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం బీర్ల అనిత ప్రజా సేవలో తనదైన ముద్ర వేస్తున్నారు. బీర్ల అయిలయ్య గారు చేపడుతున్న ప్రజా సేవా కార్యక్రమాలకు తోడుగా నిలుస్తూ, నియోజకవర్గ ప్రజలకు అవసరమైన సమయంలో నేనున్నానంటూ భరోసా కల్పిస్తున్నారు.ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా...ఆలేరు నియోజకవర్గంలో ఎక్కడ పేద కుటుంబం ఆపదలో ఉందని తెలిసినా స్పందిస్తూ వారికి ఆర్థికంగా అండగా నిలుస్తున్నారు.
కుటుంబ సభ్యులను కోల్పోయిన బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించడంతో పాటు, వారి కుటుంబానికి తక్షణ అవసరంగా ఉండేలా క్వింటాల్ బియ్యం అందిస్తూ మానవత్వాన్ని చాటుతున్నారు.
నిరుపేద ఆడబిడ్డల పెళ్లిళ్లకు ఆర్థిక చేయూత ఆర్థిక ఇబ్బందులతో తమ ఆడబిడ్డల వివాహాలను నిర్వహించలేని నిరుపేద కుటుంబాలకు బీర్ల అనిత అండగా నిలుస్తున్నారు. పేద కుటుంబాల ఆడబిడ్డల పెళ్లిళ్లకు ఆర్థిక కానుకలు అందిస్తూ, వారి కుటుంబాల్లో సంతోషం నింపుతున్నారు.ఒక కుటుంబానికి వివాహం అనేది జీవితంలో ముఖ్యమైన ఘట్టమని గుర్తించి, ఆ సమయంలో అండగా నిలవడం ద్వారా తన సేవాభావాన్ని చాటుతున్నారు.
ఉచిత అంబులెన్స్ సేవలు... ఆపదలో ప్రాణరక్షకంగా అత్యవసర పరిస్థితుల్లో సమయానికి వైద్యం అందక ఇబ్బందులు పడుతున్న ప్రజలకు ఉచిత అంబులెన్స్ సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు చేపడుతున్నారు. అత్యవసర వైద్య సేవల కోసం అంబులెన్స్ అవసరమైన వారికి సహాయం అందిస్తూ, అనేక కుటుంబాలకు ప్రాణరక్షణలో కీలకంగా నిలుస్తున్నారు.

### ఉన్నత విద్యకు చేయూత

పేదరికం కారణంగా ఉన్నత చదువులు కొనసాగించలేని విద్యార్థులకు సైతం బీర్ల అనిత అండగా నిలుస్తున్నారు. ప్రతిభ ఉన్నప్పటికీ ఆర్థిక ఇబ్బందులతో చదువుకు దూరమయ్యే పరిస్థితి రాకుండా విద్యార్థులకు అవసరమైన ఆర్థిక సహాయం అందిస్తూ వారి విద్యాభ్యాసానికి ప్రోత్సాహం అందిస్తున్నారు.

### ప్రజల కష్టమే,తన బాధ్యతగా

బీర్ల ఫౌండేషన్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్న బీర్ల అనిత, ప్రజల అవసరాలకు అనుగుణంగా స్పందిస్తూ ముందుకు సాగుతున్నారు. అనారోగ్యం, ఆర్థిక ఇబ్బందులు, కుటుంబంలో విషాదం, విద్య, వివాహం వంటి సందర్భాల్లో ప్రజలకు అండగా నిలుస్తూ సేవా కార్యక్రమాలను విస్తరిస్తున్నారు.ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా, ఆపదలో ఉన్న ప్రతి కుటుంబానికి అండగా ఉండాలి... అవసరంలో ఉన్న ప్రతి ఒక్కరికీ భరోసా కల్పించాలి అనే భావనతో బీర్ల ఫౌండేషన్ సేవలను ముందుకు తీసుకెళ్తున్నారు.సేవా స్ఫూర్తికి ప్రతిరూపంగా...బీర్ల అనిత చేపడుతున్న సేవా కార్యక్రమాలు కేవలం సహాయం అందించడానికే పరిమితం కాకుండా, ఆపదలో ఉన్న కుటుంబాలకు మానసిక ధైర్యాన్ని, నిరుపేదలకు భరోసాను, విద్యార్థులకు భవిష్యత్తుపై నమ్మకాన్ని కల్పించేలా కొనసాగుతున్నాయి.బీర్ల అయిలయ్య గారి ప్రజా సేవా కార్యక్రమాలకు తోడుగా నిలుస్తూ, బీర్ల ఫౌండేషన్ చైర్‌పర్సన్‌గా తన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తూ “ప్రజల కోసం... ప్రజల మధ్యనే” అనే సేవా స్ఫూర్తితో ముందుకు సాగుతున్న బీర్ల అనితకు ఆలేరు నియోజకవర్గ ప్రజల నుంచి జన్మదిన శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి.బీర్ల అనిత జన్మదినం సందర్భంగా ఆమెకు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని, మరింత కాలం ప్రజలకు సేవ చేసే శక్తిని భగవంతుడు ప్రసాదించాలని ఆకాంక్షిద్దాం.





# చంటి పిల్లలకు అన్నప్రసాన్నం చేసిన సర్పంచ్ సుభాష్ చంద్రబోస్



**జఫర్గడ్ ప్రతినిధి,ఆగస్టు 7,(తరంగాలు)**: మండలంలోని షాపెల్లి గ్రామం లో సర్పంచ్ తాళ్లపెల్లి సుభాష్ చంద్రబోస్ ఆధ్వర్యంలో అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించడం జరిగింది.అనంతరం చంటిపిల్లలకు అన్నప్రాసన చేయడం జరిగింది.చంటి పిల్లలకు అందించిన పోషక ఆహారాలు, గుడ్లు,బాలామృతం, వారికీ ఏవిదంగా తీసుకోవాలి తెలియపరచడం జరిగింది.ఈ కార్యక్రమం లో ఉపసర్పంచ్ మమత రాజు,కార్యదర్శి చలపతి, వార్డ్ సభ్యులు,అంగన్వాడీ టీచర్ నసీమ,సుల్తానా,తల్లులు, తదితరులు పాల్గొన్నారు.

# హర్ గర్ తిరంగ సన్నాహక సమావేశం



**జఫర్గడ్ ప్రతినిధి, ఆగస్టు 7,(తరంగాలు ):**
బిజెపి జనగామ జిల్లా అధ్యక్షులు సౌడ రమేష్ ఆదేశానుసారం హర్ గర్ తిరంగ కార్యక్రమం యొక్క జిల్లా కన్వీనర్ ఉడుగుల రమేష్ సూచన మేరకు మండల కేంద్రంలో గల మన్ కి బాత్ మండల కన్వీనర్ గిరగొని యాదగిరి గౌడ్ ఇంటి వద్ద బీజేవైఎం మండల కన్వీనర్ చవనబోయిన విఘ్నేష్ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో జిల్లా కార్యవర్గ సభ్యురాలు హర్ గర్ తిరంగ కార్యక్రమం యొక్క జిల్లా కో కన్వీనర్ గాదెపాక శ్వేత మాట్లాడుతూ దేశ భక్తిని ప్రకటించడం ప్రతి భారతీయుడి ప్రధమ కర్తవ్యం.దేశ స్వతంత్రం కోసం ఎన్నో ప్రాణ త్యాగాలు జరిగాయి.ఎంతో మంది భారత మాతా ముందు బిడ్డల ప్రాణత్యాగాల ఫలితమే నేడు మనం అనుభవిస్తున్న స్వతంత్రం ప్రతి భారతీయుడు ఇంటిపైన జాతీయ పతాకం ఏర్పాటు చేసుకోవాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కోరుకొప్పుల నాగేష్ గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు మారపల్లి రవి,బూత్ అధ్యక్షులు మోటుక ప్రేమ్ కుమార్,ఏబీవీపీ నాయకులు సిరికొండ అక్షయ్, బీజేవైఎం నాయకులు శివ సృజన్, సాంబరాజు,హరీష్, పాల్గొనడం జరిగింది.

# పి ఆర్ సి, డి ఏ లు వెంటనే ప్రకటించాలి.

- టి ఎస్ యు టి ఎఫ్ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి- సుజన్ ప్రసాదరావు



**నర్సంపేట ప్రతినిధి, ఆగస్టు:07( తరంగాలు)**
తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఖానాపురం మండల కమిటీ సభ్యత్వ క్యాంపెయిన్ లో భాగంగా ఖానాపురం మండలంలోని వివిధ పాఠశాలలు జడ్పీ.హెచ్.యస్ దబ్బీర్ పేట, అశోక్ నగర్,బుధరావుపేట, కేజిబివి స్కూల్ పాఠశాలలలో సభ్యత్వ క్యాంపెయిన్ నిర్వహిస్తూ, ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి సుజన్ ప్రసాదరావు ఉపాధ్యాయ సమస్యల గురించి మాట్లాడుతూ పి. ఆర్. సి, పెండింగ్ డి.ఏ.లు, పెన్షనర్ పెండింగ్ బిల్లులు, మెడికల్ బిల్లులు,మోడల్ స్కూలు సమస్యలు, కేజీబీవి టైం స్కేల్ వర్తింపజేయాలని, మరియు వివిధ రకాల సమస్యలపై,ఆగష్టు 7వ తారీఖున, పాఠశాలలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలియ జేయడం, ఆగష్టు 19న జిల్లా కలెక్టర్ కార్యాలయాల ముందు ధర్నాలు, మరియు ఆగష్టు 29వ తారీఖున టి.ఎస్ యు.టి.ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున హైదరాబాదులో జరిగే మహా ధర్నాకు ఉపాధ్యాయులు అందరూ పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా కార్యదర్శి కొగర రవీందర్, మండల అధ్యక్షులు వేములపల్లి రామ్మోహన్ రావు, మండల ప్రధాన కార్యదర్శి బానోతు మల్లయ్య , నరేష్, రాజేష్ రెడ్డి పాల్గొని ఈ కార్యక్రమమును విజయవంతం చేశారు..

# ఎమ్మెల్యే కుంభం సొంత నిధులతో గుర్రపు డెక్క ఆకుతొలగింపు



**యాదాద్రి భువనగిరి జిల్లా ఆర్ సి ఆగస్టు 7 తరంగాలు** వలిగొండ మండల కేంద్రంలో శుక్రవారం భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి స్వంత నిధులతో భీమ లింగం కాలువ వెంట గుర్రపు డెక్క ఆకును హిటాచి యంత్రం ద్వారా తొలగిస్తున్నారు. వలిగొండ చెరువు నుండి మొదలుకొని మల్లెపల్లి వెలవర్తి మొగిలిపాక మీదుగా ముద్దపురం వరకు కాలువలో పేరుకుపోయిన గుర్రపు డెక్కె ఆకును తొలగించేందుకు శుక్రవారం శ్రీకారం చుట్టారు భీమలింగం కాలువ పరిధిలోని రైతులు గుర్రపు డెక్క ఆకుతో దిగువ ప్రాంత రైతులకు సాగునీరు సక్రమంగా అందడం లేదని ఆకును తొలగిస్తేనే సాగునీరు అందుతుందని, ఈ విషయంపై స్థానిక ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డిని కలిసి ఆకును తొలగించాలని కోరడంతో ఆయన వెంటనే స్పందించి తొలగింపు చర్యలు చేపడుతానని హామీ ఇచ్చారు.ఇచ్చిన హామీ మేరకు శుక్రవారం వలిగొండ చెరువు వద్ద ఎమ్మెల్యే ఆదేశాలతో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తిని సహదేవ్ ఆధ్వర్యంలో హిటాచి వద్ద కొబ్బరికాయ కొట్టి ఆకుల తొలగించే కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ ఆకు తొలగింపుతో దిగువ ప్రాంత రైతులకు సాగునీరంది బీడు పడిన భూములు సశశ్యామలం కానున్నాయి.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తిని సహదేవ్ స్థానిక సర్పంచ్ కుంభం వెంకట్ పాపిరెడ్డిబ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి వలిగొండ సింగిల్ విండో చైర్మన్ గరిసే రవి వైస్ చైర్మన్ జంగారెడ్డి నాయకులు పలుసం సతీష్ గౌడ్ గంగాపురం సతీష్ గౌడ్ కంచనపల్లి ముద్దాపురం గ్రామాల సర్పంచులు రేస్ బుచ్చిరెడ్డి సామ రామ్ రెడ్డి బత్తిని లింగయ్య పబ్బు సురేందర్ గౌడ్ కాసుల వెంకన్న గౌడ్ కొండూరు సాయి చిలుకూరుసత్తిరెడ్డి రైతులు పాల్గొన్నారు.




# ఎల్ఓసి చెక్ అందజేసిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**జఫర్గడ్ ప్రతినిధి, ఆగస్టు 7,(తరంగాలు)**: మండలంలోని ఓబులాపుర్ గ్రామానికి చెందిన పేద కుటుంబానికి కిడ్నీ శస్త్రచికిత్స కోసం తెలంగాణ రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు శ్రీ కడియం శ్రీహరి రూ.9,25,000 (తొమ్మిది లక్షల ఇరవై ఐదు వేల రూపాయల) విలువైన ఎల్.ఓ.సి. మంజూరు చేయించి అందజేశారు. ఓబులాపూర్ గ్రామానికి చెందిన అలుగోజు శివకృష్ణ అలుగోజు రవీంద్రాచారి కిడ్నీ సంబంధిత సమస్యలతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రత్యేక శ్రద్ధ వహించారు. బాధిత కుటుంబ పరిస్థితిని ముఖ్యమంత్రి దృష్టికి స్వయంగా తీసుకెళ్లి రూ.9.25 లక్షల విలువైన ఎల్.ఓ.సి. మంజూరు చేయించి కుటుంబానికి అందేలా చర్యలు తీసుకున్నారు.ఈ కార్యక్రమంలోముఖ్య పాత్ర పోషించి కుటుంబ సభ్యుల కు అండగా నిలిచిన జఫర్గడ్ పాక్స్ చైర్మన్ తీగల కరుణాకర్ రావు,ఓబులాపూర్ స్థానిక సర్పంచ్ దొంతమల్ల సంతోష్ మాజీ సర్పంచ్ గ్రామాభివృద్ధి కమిటీ చైర్మన్ గార్లపాటి నీరజ రెడ్డి గారులి సహకరించారు.కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక ఉపసర్పంచ్



ఎంపెల్లి సమ్మయ్య గౌడ్, మాజీ ఎంపిటిసి మొగలగాని కుమార్,వార్డు సభ్యులు వడ్లకొండ స్వప్న స్వామి, లొంక రమ మహేందర్ , మండలసీనియర్ నాయకులు అలుగోజు అనిల్ కుమార్,గ్రామ నాయకులుమొగలగని సాంబరాజు తదితరులు పాల్గొన్నారు.బాధిత కుటుంబ సభ్యులు అలుగోజు రవీంద్ర చారి, శ్రీను,హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.పేద కుటుంబానికి ఆపద సమయంలో అండగా నిలిచి, కిడ్నీ శస్త్రచికిత్సకు రూ.9.25 లక్షల ఎల్.ఓ.సి. మంజూరు చేయించినకడియం శ్రీహరి కి ఈ కార్యక్రమానికి సహకరించిన నాయకులు, ప్రజాప్రతినిధులకు ఓబులాపూర్ గ్రామ ప్రజల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు, అభినందనలు తెలియజేశారు.

జాతీయ దిన పత్రిక
తరంగాలు
THARANGALU DAILY NEWS
శనివారం, 08 ఆగస్టు, 2026


# హామీలతో మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెబుతారు

- నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి
- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి



**యాదాద్రి భువనగిరి, ఆగస్టు 7, తరంగాలు:**
ఎన్నికల సమయంలో ప్రజలకు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని అమలు చేయకుండా అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తోందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి విమర్శించారు. శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఏటా రెండు లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని, నిరుద్యోగ భృతి రూ.4 వేలు అందిస్తామని, పోస్ట్‌గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన నిరుద్యోగులకు రూ.లక్ష ఇస్తామని హామీలు ఇచ్చిందని రాకేష్ రెడ్డి పేర్కొన్నారు. అయితే అధికారంలోకి వచ్చి కాలం గడుస్తున్నా ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కదానినీ పూర్తిస్థాయిలో నెరవేర్చలేదని ఆరోపించారు.నిరుద్యోగులు, విద్యార్థులు, రైతులు, ఉద్యోగులు, అన్ని వర్గాల ప్రజలకు అన్యాయం చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక పాలన కొనసాగిస్తోందని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే రాబోయే రోజుల్లో ప్రజల ఆగ్రహాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయని, ప్రజలు అన్నింటినీ గమనిస్తున్నారని రాకేష్ రెడ్డి పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై బీఆర్ఎస్ నిరంతరం పోరాటం చేస్తుందని తెలిపారు.ఈ సమావేశంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు, మండల నాయకులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆషాఢ మాస బోనాల వేడుకల్లో పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్- పెండెం శ్రీలక్ష్మీ రామానంద్






**నర్సంపేట ప్రతినిధి, ఆగస్టు:07(తరంగాలు)**
ఆషాఢ మాసాన్ని పురస్కరించుకుని నర్సంపేట పట్టణంలోని బాలాజీ మహిళా డిగ్రీ కళాశాలలో నిర్వహించిన బోనాల వేడుకలు భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నర్సంపేట మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీ రామానంద్ హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజలందరికీ ఆయురారోగ్యాలు సుఖ శాంతులు, సమృద్ధిగా వర్షాలు కురిసి రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు, కళాశాల విద్యార్థినులు సంప్రదాయ వస్త్రధారణలో బోనాలను సమర్పిస్తూ సాంస్కృతిక కార్యక్రమాలతో వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు..ఈ సందర్భంగా చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీరామానంద్ మాట్లాడుతూ తెలుగు సంస్కృతి, సాంప్రదాయాలను పరిరక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. విద్యార్థుల్లో మన సంస్కృతిపై అవగాహన పెంపొందించే ఇటువంటి కార్యక్రమాలు అభినంద నీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మోర్తాల రామ్ రాజ్, మాజీ ఎంపీటీసీ కాట ప్రభాకర్, నర్సంపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొంత రంజిత్, కళాశాల యాజమాన్యం,అధ్యాపకులు, విద్యార్థినులు, స్థానిక ప్రజా ప్రతినిధులు మరియు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# తల్లిపాలు బిడ్డకు సంపూర్ణ ఆరోగ్య రక్షణ



**సంగెం ఆగస్టు 7 తరంగాలు** తల్లిపాలు శిశువుకు సంపూర్ణ పోషకాహారాన్ని అందించడంతో పాటు అనేక వ్యాధుల నుంచి రక్షణ కల్పిస్తాయని ముమ్మిడివరం సర్పంచ్ నాల్లం వీరస్వామి అన్నారు. తల్లిపాల ప్రాముఖ్యతపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు తల్లిపాల వారోత్సవం సందర్భంగా గ్రామపంచాయతీ ఆవరణలో కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ వీరస్వామి మాట్లాడుతూ శిశువు పుట్టిన వెంటనే వీలైనంత త్వరగా తల్లిపాలు పట్టించాలని సూచించారు. ముఖ్యంగా మొదటి ఆరు నెలల పాటు శిశువుకు తల్లిపాలు మాత్రమే ఇవ్వడం వల్ల శారీరక, మానసిక ఎదుగుదల మెరుగుపడుతుందని తెలిపారు. తల్లిపాలలో శిశువు ఎదుగుదలకు అవసరమైన పోషకాలు, రోగనిరోధక శక్తిని పెంచే పదార్థాలు సమృద్ధిగా ఉంటాయని వివరించారు. అదేవిధంగా తల్లులు అపోహలకు గురికాకుండా తల్లిపాల ప్రాముఖ్యతను తెలుసుకోవాలని, శిశువుకు క్రమం తప్పకుండా తల్లిపాలు అందించాలని సూచించారు. గర్భిణులు, బాలింతలకు తల్లిపాలపై అవగాహన కల్పిస్తూ పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పామనూరి అమృత, అంగన్‌వాడీ టీచర్ దామెరుపుల రజిత, ఆశా వర్కర్ విజయ, బాలింతలు, గర్భిణులు తదితరులు పాల్గొన్నారు.

# పుట్టిన బిడ్డ నుండి రెండేళ్ల శిశువు వరకు తల్లి పాలు శ్రేయస్కరం

- తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించిన
- ఎంపీడీవో - అద్వైత
- సిడిపిఓ - మధురిమ



**నర్సంపేట ప్రతినిధి, ఆగస్టు:07( తరంగాలు)**
తల్లిపాల వారోత్సవాల ముగింపు కార్యక్రమం లో భాగంగా ఖానాపురం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో గ్రామ సర్పంచ్ దాసరి రమేష్ అధ్యక్షతన కార్యక్రమం ఏర్పాటు చేయగా కార్యక్రమానికి సిడిపిఓ మధురిమ, ఎంపీడీవో అద్వైత హాజరై ఏడుగురు గర్భిణీలకు శ్రీమంతాలను, ముగ్గురు చిన్న పిల్లలకు అన్నప్రాసన చేయించారు. ఈ సందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ పుట్టిన బిడ్డకు వెంటనే తల్లి తొలి పాలను తప్పనిసరిగా ఇవ్వాలని, శిశువుకు రెండేళ్ల వయసు వరకు తల్లిపాలే ఉత్తమ ఆహారమని, గర్భిణీలు, బాలింతలు పోషకాహారం తీసుకోవడం ద్వారా తల్లి, బిడ్డ ఆరోగ్యం మెరుగుపడుతుందని వివరించారు. ఎంపీడీవో అద్వైత మాట్లాడుతూ గర్భిణీలు గర్భాధారణ సమయంలో అన్ని వైద్య పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాలని, ప్రసవానంతర మానసిక ఒత్తిడిని అధిగమించే మార్గాలు, తల్లి పాలు ఇవ్వాల్సిన సరైన విధానం, తల్లి పాల వల్ల శిశువుకు కలిగే ఆరోగ్య ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. తల్లి ఆరోగ్యం, శిశువు ఎదుగుదల పరస్పరం అనుబంధమై ఉంటాయని తెలిపారు. సర్పంచ్ రమేష్ మాట్లాడుతూ గర్భిణీలు ఆరోగ్యానికి సంబంధించిన పుస్తకాలు చదవడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం, సురక్షిత ప్రసవానికి అవసరమైన జాగ్రత్తలు పాటించడం ఎంతో ముఖ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ దామోదర్ రెడ్డి, ఏ సి డి పి ఓ, ఐ సి డి ఎస్ సూపర్వైజర్ రమ, మండలంలోని అంగన్వాడి టీచర్ లు, ఆశా కార్యకర్తలు, ఏ ఎన్ ఎం లు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలతో గ్రామాల సమగ్రాభివృద్ధి


- ప్రతి మండలం 2 సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను ఎంచుకోవాలి: కలెక్టర్ అంకిత్

**భద్రాద్రి జిల్లా బ్యూరో తరంగాలు న్యూస్ ఆగస్టు 7**
2026--27 ఆర్థిక సంవత్సరానికి జిల్లా, మండల పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలను సమర్థవంతంగా రూపొందించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. ప్రతి మండలం రెండు సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను ప్రాధాన్యతగా ఎంపిక చేసి, వాటికి అనుగుణంగా కనీసం 25 శాతం ప్రాజెక్టు ఆధారిత కార్యకలాపాలను ప్రణాళికల్లో చేర్చాలని సూచించారు.గ్రామాల వాస్తవ అవసరాలు, ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదల, పేదరిక నిర్మూలన, ఉపాధి, ఆరోగ్యం, విద్య, తాగునీరు, పారిశుద్ధ్యం, మహిళా సాధికారత, సామాజిక న్యాయం వంటి అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. గ్రామీణ పర్యాటకం, ఆహార ప్రాసెసింగ్, వ్యవసాయ ఆధారిత విలువవృద్ధి, పశు సంవర్ధక రంగం, మహిళా స్వయం సహాయక సంఘాల ఆదాయాభివృద్ధి వంటి ప్రాజెక్టులను ప్రోత్సహించాలని తెలిపారు.గ్రామసభల ద్వారా ప్రజల అభిప్రాయాలను సేకరించి, శాఖల నిధులు--వనరులను సమన్వయం చేస్తూ ఫండ్ కన్వర్జెన్స్‌తో సమగ్ర అభివృద్ధి ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి ప్రాజెక్టుకు లక్ష్యం, వ్యయం, నిధుల వనరు, అమలు శాఖ, కాలపట్టిక, ఆశించిన ఫలితాలను స్పష్టంగా పేర్కొనాలని సూచించారు.ఐడీఓసీ సమావేశ మందిరంలో జరిగిన ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ విద్యా చందన, జెడ్పీ సీఈవో నాగలక్ష్మి, జిల్లా ప్రణాళిక అధికారి సునీత, జిల్లా పంచాయతీ అధికారి అనూష, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.




# ప్రభుత్వ ఉద్యోగం ప్రజాసేవ కోసమా లేక రాజకీయ సేవ కోసమా



**నర్సంపేట ప్రతినిధి, ఆగస్ట్:07( తరంగాలు)**
నర్సంపేట నియోజకవర్గం ఖానాపురం మండలం పరిధిలో ప్రభుత్వ ఉద్యోగి హోదాలో ఉండి అన్ని రాజకీయ పార్టీలకు సమాన దూరంలో ఉండాల్సిన బాధ్యత మరిచి కాంగ్రెస్ పార్టీ ఫ్లెక్సీలో ఫోటోలతో నిత్య దర్శనం ఇస్తుండడం ప్రజలను ఆశ్చర్యానికి గురిచేస్తుంది. నిత్యం విధులలో ప్రజలకు సేవ చేయాల్సిన పంచాయితీ కార్యదర్శి బాధ్యతలు మరిచి గత నెల రోజుల నుండి పంచాయతీ కార్యాలయ ఆవరణలో కాంగ్రెస్ పార్టీ ఫ్లెక్సీలో కార్యదర్శి అని ఫోటోతో పంచాయతీ కార్యదర్శి కడగండ్ల రమ్య కుమారి దర్శనం ఇస్తున్నారు. రమ్య కుమారి గ్రామ పంచాయతీ కార్యదర్శి నా లేక కాంగ్రెస్ పార్టీ కార్యదర్శ అనేది గ్రామ ప్రజలకు అంతు పట్టడం లేదు. మండల కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న రాగంపేట గ్రామంలో ఇంత జరుగుతున్నా పై స్థాయి అధికారులకు కనిపించడం లేదా, లేదంటే వారికి తెలిసే ఇదంతా జరుగుతుందా అనేది అంతుపట్టడం లేదు. అట్టి ఫ్లెక్సీ సైతం కార్యదర్శి పెట్టించినట్లు తెలుస్తుంది. పంచాయతీ కార్యదర్శి వద్దకు గ్రామ ప్రజలు వెళ్లి ఏదైనా సమస్య వల్ల ఇబ్బంది ఉందని అడిగితే మీది ఏ పార్టీ అని ప్రశ్నించి సమాధానం చెప్పడం విడ్డూరం... అంటే కేవలం కాంగ్రెస్ పార్టీకి మాత్రమే పనిచేయడానికి వచ్చారా అనే చర్చ సైతం ప్రజలను ఆవేదనకు గురిచేస్తుంది. తక్షణమే పై స్థాయి అధికారులు స్పందించి చర్యలు తీసుకుని సదరు అధికారిని మార్చాలని, లేదంటే బిజెపి మండల పార్టీ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలతో కలిసి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి ఫిర్యాదు చేయడం జరుగుతుందని బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు రాధారపు అశోక్ తెలిపారు.

జాతీయ దిన పత్రిక

తరంగాలు

# ఓబిసి రిజర్వేషన్ల ప్రదాత బిందేశ్వర ప్రసాద్ మండల్ యాదవ్

- బిపి మండల్ యాదవ్ కు నివాళులర్పించిన మల్లి బాబు యాదవ్



**ఇల్లందు ప్రతినిధి ఆగస్టు 7, ( తరంగాలు):** భారతదేశ చరిత్రలో ఓబీసీలకు ఆగస్టు 7వ తారీకు ఒక సువర్ణ అధ్యాయానికి నాంది పలికిందని, దానికి స్ఫూర్తి ప్రదాత బిందేశ్వర్ ప్రసాద్ మండల్ యాదవ్ అని, ఆ మహనీయుని వల్లనే ఓబీసీల తలరాతలు మారడం జరిగిందని, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ అభివర్ణించారు. మండల్ రిజర్వేషన్ డే సందర్భంగా కామేపల్లి మండలం పండితాపురం లో బిందేశ్వర్ ప్రసాద్ మండల్ యాదవ్ చిత్రపటానికి మల్లి బాబు యాదవ్ పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఆగస్టు 7వ తారీకు ను సామాజిక న్యాయ దినోత్సవంగా జరుపుకుంటు న్నామని, దీనికి ప్రధాన వ్యక్తి బిందేశ్వర్ ప్రసాద్ యాదవ్ కోట్లాది వెనుకబడిన వర్గాల జీవితాలలో వెలుగు నింపిన మహా నాయకుడు అని, తన జీవితమంతా రాజకీయ అధికారం కోసం కాకుండా ఓ బి సి,ఎస్. సి ఎస్. టి వర్గాల కు సమాన అవకాశాలు కల్పించాలని పోరాటం చేసిన మహాయోధుడని, ఆ పోరాటానికి ఫలితంగా 1990 ఆగస్టు 7వ తారీఖున నాటి ప్రధాని విపి సింగ్ హయాంలో ఓబీసీలకు 27 శాతం రిజర్వేషన్లు కల్పించడం జరిగిందని తెలిపారు. ఒక రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా, ఎంపీగా,కేంద్ర మంత్రిగా పనిచేసినప్పటికీ నిత్యం బడుగు బలహీన వర్గాల పక్షాన పోరాడి రిజర్వేషన్లు సాధించారని అన్నారు.



అంతకుముందు ఏ నాయకుడు చేయని విధంగా దేశమంతటా పర్యటించి బడుగు బలహీన వర్గాల స్థితిగతులను గమనించి దేశంలో 52 శాతం పైగా ఉన్న బీసీలకు రిజర్వేషన్లు కల్పించాల్సిన అవసరం ఉందని కేంద్రానికి నివేదిక ఇవ్వడం జరిగిందని, ఒక వ్యక్తి తన కోసం కాకుండా సమాజం కోసం బ్రతికారని, అలాంటి బీపీ మండల్ యాదవ్ ను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి షేక్ ఫతే మహమ్మద్, కొమ్మి నేపల్లి గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ మేకల మల్లికార్జునరావు, ఓబీసీ జిల్లా నాయకులు చల్ల మల్లయ్య, మండల కాంగ్రెస్ నాయకులు షేక్ రబ్బానీ పాషా, శీలం పుల్లయ్య, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పాటిబండ్ల ప్రసాద్, గుగులోతు రవి, జక్కంపూడి వెంకటేశ్వర్లు, బండి ఉపేందర్, ధరావత్ హరిచంద్ర, మేకల లక్ష్మీనారాయణ, భూక్య వీరన్న, బానోతు లక్ష్మ, దేరంగుల తిరపయ్య, రామారావు, తురక బిక్షం, చల్ల చిన్న మల్లయ్య, పగిడిపల్లి రాములు, మొగిలి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# నాలాపై ప్రైవేట్ హాస్పిటల్ మెట్లు నిబంధనలకు తూట్లు

ఖమ్మంలోని స్టార్ పిల్లల హాస్పిటల్ వద్ద నాలాను ఆక్రమించి మెట్ల నిర్మాణం, ప్రజల రాకపోకలకు ఇబ్బందులు, అధికారులు చూసీచూడనట్టేనా?, వెంటనే విచారణ చేసి చర్యలు తీసుకోవాలన్న స్థానికుల డిమాండ్



**ఖమ్మం, టౌన్ తరంగాలు న్యూస్ ఆగస్టు 7**

నగరంలో అక్రమ నిర్మాణాలు రోజురోజుకూ పెరుగుతున్నాయనే ఆరోపణలకు తాజాగా మరో ఉదాహరణ వెలుగులోకి వచ్చింది. ఖమ్మంలోని స్టార్ పిల్లల హాస్పిటల్ వద్ద ప్రభుత్వ నాలాపై ఇనుప మెట్లు నిర్మించినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. నాలా పైనే మెట్ల నిర్మాణం చేపట్టడం వల్ల ప్రభుత్వ స్థలం ఆక్రమణకు గురైందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.స్థానికుల కథనం ప్రకారం, హాస్పిటల్‌కు వచ్చే వారి సౌకర్యం పేరుతో నాలాపై శాశ్వతంగా మెట్లు ఏర్పాటు చేయడం చట్టవిరుద్ధమని పేర్కొంటున్నారు. ఈ నిర్మాణం కారణంగా నాలా నిర్వహణ పనులకు ఆటంకం ఏర్పడే అవకాశం ఉందని, వర్షాకాలంలో నీటి ప్రవాహానికి కూడా ఇబ్బందులు తలెత్తే ప్రమాదం ఉందని అంటున్నారు.ప్రభుత్వ నాలాలు, రహదారులు, కాలువలపై ఎలాంటి నిర్మాణాలు చేపట్టాలన్నా సంబంధిత శాఖల అనుమతి తప్పనిసరి. అయితే ఈ నిర్మాణానికి అనుమతులు తీసుకున్నారా? మున్సిపల్ అధికారులు, టౌన్ ప్లానింగ్ విభాగం పరిశీలించిందా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ప్రజా స్థలాలను ఆక్రమించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తరచూ ప్రకటిస్తున్న అధికారులు, ఇలాంటి నిర్మాణాల విషయంలో ఎందుకు మౌనం వహిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. సంబంధిత శాఖలు వెంటనే స్థలాన్ని పరిశీలించి, నిర్మాణం నిబంధనలకు విరుద్ధంగా ఉంటే తొలగించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# బాలికలను శిక్షించొద్దు.. స్నేహపూర్వకంగా మెలగాలి



బాలల హక్కుల పరిరక్షణకు సమన్వయంతో పనిచేయాలి: వందన గౌడ్

**మణుగూరు, టౌన్ తరంగాలు న్యూస్ ఆగస్టు 7:** తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు కంచర్ల వందన గౌడ్ శుక్రవారం మణుగూరు ప్రాజెక్టు పరిధిలోని శేషగిరినగర్ అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించారు. అన్నప్రాసన కార్యక్రమంలో పాల్గొని చిన్నారులకు అందుతున్న పోషకాహారం, ఆరోగ్య సేవలు, పూర్వ ప్రాథమిక విద్య, బాలల హాజరు, నిర్వహిస్తున్న రిజిస్టర్లను పరిశీలించారు. చిన్నారులతో ఆత్మీయంగా మాట్లాడి వారి అభ్యాసాన్ని పరిశీలించారు.అనంతరం మణుగూరులోని బాలికల బాలల గృహాన్ని సందర్శించి అక్కడి పరిసరాలు, వసతులు, విద్యా సౌకర్యాలను పరిశీలించారు. బాలికల చదువులు, నైపుణ్యాలు, వారు ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. బాలికలను ఎట్టి పరిస్థితుల్లోనూ శిక్షించరాదని, వారితో స్నేహపూర్వకంగా మెలుగుతూ ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సిబ్బందికి సూచించారు. బాలికలతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు.అనంతరం జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి జిల్లాకు ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఒడిశా రాష్ట్రాలతో సరిహద్దులు ఉన్నందున వలస కార్మికుల రాక ఎక్కువగా ఉంటోందని, బాల్య వివాహాల నివారణకు మూడు రాష్ట్రాల సంబంధిత అధికారులతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిణి జె.ఎం. స్వర్ణలత, బాలల సంక్షేమ కమిటీ సభ్యులు సుమిత్రాదేవి, అంబేద్కర్, మణుగూరు ప్రాజెక్టు శిశు అభివృద్ధి పథకం అధికారిణి జయలక్ష్మి, పర్యవేక్షకులు, జిల్లా బాలల సంరక్షణ అధికారిణి హరికుమారి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగుల పింఛన్ రూ.6 వేలకు పెంచాలి

- ఎన్ పి ఆర్ డి ఇండియా జిల్లా అధ్యక్షుడు అడ్డ రాజు



**సంగెం, ఆగస్టు 7 తరంగాలు**

వికలాంగులకు ప్రస్తుతం అందిస్తున్న సామాజిక భద్రత పింఛన్‌ను నెలకు రూ.6,000లకు పెంచాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్ పి ఆర్ డి ఇండియా) వరంగల్ జిల్లా అధ్యక్షుడు అడ్డ రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే ఇందిరమ్మ గృహ పథకంలో వికలాంగులకు 5 శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరారు.ఎన్ పి ఆర్ డి ఇండియా ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో శుక్రవారం మండల స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి చిర్రా బాబు అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షుడు అడ్డ రాజు హాజరయ్యారు.ఈ సందర్భంగా అడ్డ రాజు మాట్లాడుతూ వికలాంగుల హక్కుల పరిరక్షణలో ప్రభుత్వాలు మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. వికలాంగుల హక్కుల చట్టం--2016పై ప్రభుత్వంలోని అన్ని శాఖల అధికారులకు సమగ్ర అవగాహన కల్పించాలని కోరారు. చట్టం ద్వారా వికలాంగులకు కల్పించిన విద్య, ఉపాధి, రిజర్వేషన్లు, సామాజిక భద్రత, సంక్షేమ పథకాలు తదితర హక్కులు ప్రతి అర్హుడికి అందేలా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు.వికలాంగులు సంఘటితంగా, ఐక్యంగా ఉన్నప్పుడే తమ హక్కులను సాధించుకోవడం సాధ్యమవుతుందని ఆయన అన్నారు. ప్రతి గ్రామంలో వికలాంగుల సంఘాలను బలోపేతం చేసి, సమస్యల పరిష్కారం కోసం ప్రజాస్వామ్యబద్ధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని పిలుపునిచ్చారు. ప్రతి వికలాంగుడు తన హక్కులపై అవగాహన పెంచుకొని ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.సంగెం మండల నూతన కమిటీ ఎన్నిక సమావేశం సందర్భంగా ఎన్ పి ఆర్ డి ఇండియా మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీ అధ్యక్షుడిగా చిర్రా బాబు, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా వేల్పుల ప్రభాకర్, కార్యదర్శిగా మెట్టుపెల్లి అనిల్ ఎన్నికయ్యారు.ఉపాధ్యక్షులుగా కొమ్ముల భాస్కర్, దేవరుప్పుల వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శిగా బోళ్ల రాజు ఎన్నికయ్యారు. నూతన కమిటీ సభ్యులు వికలాంగుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తామని తెలిపారు.

# రాజకీయాలకు అతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు

పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి



**సంగెం ఆగస్టు 7 తరంగాలు** మండలంలోని రైతు వేదికలో 65 మంది అర్హులైన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పంపిణీ చేశారు. అనంతరం 8 మందికి ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ కాపీలను అందజేశారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక సంగెం మండలానికి 550 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేయడం సంతోషకరంగా ఉందని,ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని, గత బిఆర్ఎస్ ప్రభుత్వం పాలకుల వల్ల ధనిక రాష్ట్రం అప్పుల కుప్పగా మారిందని అన్నారు. గత బి ఆర్ ఎస్ నాయకులు కళ్యాణ లక్ష్మి, ముఖ్యమంత్రి సహాయనిధి పథకంలో అక్రమాలు చేసారని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రాధాన్యత క్రమంలో దశలవారీగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరి చేస్తున్నామన్నారు.

# పట్టా భూమిని క్రీడా ప్రాంగణానికి ఎలా కేటాయిస్తారు

- ఆదివాసీ రైతు ఎకరం భూమిపై వివాదం..
- నాలుగేళ్లుగా దిక్కుతోచని స్థితిలో ఆదివాసి కుటుంబం
- న్యాయం చేయాలంటున్న తుడుందెబ్బ
- ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాం.. హక్కులు సాధించే వరకు పోరాటం: గోగ్గెల రామస్వామి




**ఇల్లందు ప్రతినిధి, ఆగస్టు 7 (తరంగాలు):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు మండలం పూబెల్లి గ్రామానికి చెందిన ఆదివాసీ రైతు కల్తి మల్లయ్యకు సంబంధించిన పట్టా భూమిలో ఒక ఎకరాన్ని క్రీడా ప్రాంగణం కోసం కేటాయించడంపై వివాదం నెలకొంది. తమకు న్యాయం చేయాలని రైతు కుటుంబం కోరుతోంది. కల్తి పాపయ్య ఆదివాసీ (లేటు) వారసుడైన కల్తి మల్లయ్య సర్వే నంబర్ 225/89లో మూడు ఎకరాల పట్టా భూమి కలిగి ఉన్నామని, అందులో వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని తెలిపారు. అయితే గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో క్రీడా ప్రాంగణం కోసం తమ మూడు ఎకరాల భూమిలో నుంచి ఒక ఎకరం భూమిని 2023లో పంచాయతీ కార్యదర్శి, రెవెన్యూ అధికారులు కేటాయించారని చెబుతూ తీసుకున్నారని రైతు ఆరోపించారు. తమ పట్టా భూమిని క్రీడా ప్రాంగణానికి ఎవరు, ఏ ప్రాతిపదికన కేటాయించారంటూ పంచాయతీ కార్యదర్శిని ప్రశ్నించినప్పటికీ, పొంతనలేని సమాధానాలతో కాలయాపన చేస్తున్నారని మల్లయ్య ఆవేదన వ్యక్తం చేశారు. పట్టా భూమిని క్రీడా ప్రాంగణానికి కేటాయించడంపై గ్రామ ప్రజలు సైతం ప్రశ్నలు లేవనెత్తుతున్నారని తెలిపారు.



ఈ సమస్యపై 2023లో అప్పటి తహసీల్దార్‌కు ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ నాయకుడు గోగ్గెల రామస్వామి ఆధ్వర్యంలో రాతపూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. అయినప్పటికీ సమస్యకు ఇప్పటివరకు పరిష్కారం లభించలేదని తెలిపారు.

1/70 చట్టానికి విరుద్ధంగా భూమి తీసుకోవడం సరికాదు ఈ సందర్భంగా తుడుందెబ్బ నాయకుడు గోగ్గెల రామస్వామి మాట్లాడుతూ, ఫిఫ్త్ షెడ్యూల్ ప్రాంతాల్లో ఆదివాసీల భూముల పరిరక్షణకు సంబంధించిన 1/70 చట్ట నిబంధనలకు విరుద్ధంగా ఆదివాసీ రైతుకు చెందిన భూమిని క్రీడా ప్రాంగణం పేరుతో తీసుకోవడం సరికాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత నాలుగేళ్లుగా ఒక ఎకరం భూమిని కోల్పోయి ఆదివాసీ కుటుంబం అనేక ఇబ్బందులు ఎదుర్కొంటోందని అన్నారు. ఈ అంశాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు తుడుందెబ్బ ఆధ్వర్యంలో పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

## పోలీస్ కళాజాత బృందంచే సామజిక అంశాలపై ప్రజలకు అవగాహన

•యస్ ఐ బి. రామారావు



**జఫర్గడ్ ప్రతినిధి, ఆగష్టు, 7,(తరంగాలు):** జాగృతి పోలీస్ కళా బృందం, వరంగల్ నగర పోలీస్ కమీషనర్ , ఎన్ . శ్వేత ఐపీయస్ ఆదేశాల మేరకు వరకు జాఫర్ ఘడ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని తిమ్మంపేట్ గ్రామంలో ప్రజల నుద్దేశించి యస్ ఐ రామారావు మాట్లాడుతు చాల మంది యువకులు గంజాయి డ్రగ్స్,గుట్క మత్తు పదార్థాల బారిన పడవద్దని,గంజాయి అమ్మిన సేవించిన 8712584473 మొబైల్ నెంబరుకు సమాచారమందించాలని చెప్తు, కళా బృందశీ సభ్యులు చదువుపై ,రోడ్డు ప్రమాదాలు, బాల్య వివాహాలు, బాల కార్మికులు, డయల్100, సీసీటీవీ కెమెరాలు, ముసలి తల్లితండ్రులను మంచిగ చూసుకోవాలని వివిధ అంశాలపై పాడిన పాటలు ఆలోచింప చేశాయి. మూఢ నమ్మకాలపై మ్యాజిక్ షో, మరియు సైబర్ క్రైమ్స్, ఆన్ లైన్ బెట్టింగ్ గేమ్స్ పై నాటిక ద్వార ప్రదర్శన చేస్తు 1930 నేషనల్ సైబర్ హెల్ప్ లైన్ నంబర్ గురించి చెప్పినారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ కవిత రాజేందర్ రెడ్డి , మాజీ జడ్పీటీసీ బేబీ శ్రీను కానిస్టేబుల్స్ ఆఫీసర్స్,కళాబృందం ఇంచార్జ్ వుమెన్ఏ యస్ ఐ నాగమణి ,సభ్యులు, హెడ్ కానిస్టేబుల్స్ విలియమ్, వెంకటేశ్వర్లు,రత్నయ్య, పీసీ పూల్ సింగ్, హోంగార్డ్స్ శ్రీనివాస్, నారాయణ, చిరంజీవి,గ్రామ ప్రజలు 300 మంది పాల్గొన్నారు.



## ముంబై ఇండియన్స్‌కు సూర్యకుమార్ గుడ్ బై!

ముంబై ఇండియన్స్ స్టార్ ప్లేయర్ సూర్యకుమార్ యాదవ్ ఆ జట్టు వీడేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఐపీఎల్ 2027 సీజన్‌కు ముందే అతను జట్టు నుంచి తప్పుకోనున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇప్పటికే ఆ జట్టు కెప్టెన్ హార్దిక్ పాండ్యా.. టీమ్‌లో కొనసాగలేనని సమాచార మిచ్చినట్లు వార్తలు వచ్చాయి. హార్దిక్ పాండ్యాను ఇతర జట్టుకు ట్రేడింగ్ చేసి తమకు కావాల్సిన ఆటగాళ్లను తీసుకోవాలనే యోచనలో ముంబై ఇండియన్స్ ఉంది. ఇప్పటికే సీఎస్‌కే, కేకేఆర్, సన్‌రైజర్స్ హైదరాబాద్, పంజాబ్ కింగ్స్, లక్నో సూపర్ జెయింట్స్‌తో హార్దిక్ పాండ్యా ట్రేడ్ డీల్‌కు సంబంధించి ముంబై ఇండియన్స్ సంప్రదింపులు జరిపినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే హార్దిక్ పాండ్యా ట్రేడ్ డీల్ వ్యవహారం తీవ్ర చర్చనీయాంశ మైంది. ఇది ఇలా ఉండగానే సూర్యకుమార్ యాదవ్ ట్రేడ్ డీల్ వార్తలు కూడా తెరపైకి వచ్చాయి. ముంబై ఇండియన్స్ జట్టులో కొనసాగేందుకు సూర్యకుమార్ యాదవ్ సుముఖంగా లేదని, అతన్ని లక్నో సూపర్ జెయింట్స్‌కు ట్రేడ్ చేసేందుకు ప్రయత్నాలు జరిగాయని తెలుస్తోంది. అయితే లక్నో జట్టులో చేరేందుకు సూర్య విముఖత చూపినట్లు సమాచారం. ముంబై ఇండియన్స్ నుంచి అతని నిష్క్రమణ ఖాయమైనప్పటికీ.. అతను ఏ జట్టులో చేరుతాడనేది ఇంకా అధికారికంగా ప్రకటించలేదు. ఐపీఎల్ 2026 సీజన్‌లో ముంబై ఇండియన్స్ పేలవ ప్రదర్శన కనబర్చింది. 14 మ్యాచ్‌ల్లో పదింటిలో ఓడి పాయింట్స్ టేబుల్‌లో 9వ స్థానంలో నిలిచింది. సూర్యకుమార్ యాదవ్ తీవ్రంగా నిరాశపర్చాడు. ఐపీఎల్ 2025 సీజన్‌లో 16 మ్యాచ్‌ల్లో 717 పరుగులు చేసిన సూర్య.. 2026 సీజన్‌లో మాత్రం 13 మ్యాచ్‌ల్లో 2 హాఫ్ సెంచరీలతో 270 పరుగులే చేశాడు. అతని పేలవ ఫామ్ ముంబై విజయవకాశాలను దెబ్బతీసింది. ఈ నేపథ్యంలోనే సూర్యతో పాటు పలువురు కీలక ఆటగాళ్లను తొలగించాలని ముంబై మేనేజ్‌మెంట్ నిర్ణయించింది. హార్దిక్ పాండ్యాను కోల్‌కతా నైట్‌రైడర్స్‌కు ట్రేడ్ చేసేందుకు చర్చలు జరుగుతుండగా.. సూర్య ట్రేడ్ డీల్‌పై క్లారిటీ లేదు. అయితే సూర్య నిష్క్రమణపై ముంబై ఇండియన్స్ అధికారిక ప్రకటన చేయాల్సి ఉంది. పేలవ బ్యాటింగ్ ప్రదర్శనతో సూర్య.. టీమిండియా టీ20 కెప్టెన్సీతో పాటు జట్టులో కూడా చోటు కోల్పోయాడు.

## సన్‌రైజర్స్ ఆటగాళ్లపై ముంబై ఇండియన్స్ కన్ను!

ఐపీఎల్ 2026 సీజన్‌లో ముంబై ఇండియన్స్ అంచనాలను అందు కోలేకపోయింది. టైటిల్ ఫేవరేట్‌గా బరిలోకి దిగిన ముంబై ఇండియన్స్ 14 మ్యాచ్‌ల్లో పదింటిలో ఓడి తీవ్రంగా నిరాశపర్చింది. దాంతో పాయింట్స్ టేబుల్‌లో 9వ స్థానంతో సరిపెట్టుకుంది. ఐదు సార్లు ఛాంపియన్ అయిన ముంబై ఇండియన్స్‌కు ఇది ఏ మాత్రం ఆమోదయోగ్యమైన ప్రదర్శన కాదు. జట్టు నిండా స్టార్లు ఉన్నా అంచనాలకు తగ్గట్లు రాణించలేకపోయింది. బ్యాటింగ్‌తో పాటు బౌలింగ్ వైఫల్యం ముంబై పతనాన్ని శాసించింది. ఈ ఘోర పరాజ యాన్ని సీరియస్‌గా తీసుకున్న ముంబై ఇండియన్స్.. వచ్చే సీజన్‌లో టైటిల్ గెలవడమే లక్ష్యంగా జట్టును సిద్ధం చేస్తోంది. జట్టును వీడాలని నిర్ణయించుకున్న కెప్టెన్ హార్దిక్ పాండ్యాను అడ్డు పెట్టుకొని తమకు కావాల్సిన ఆటగాళ్లను ఇతర జట్ల నుంచి ట్రేడ్ చేసుకునేందుకు ప్రయత్నిస్తోంది. ముఖ్యంగా సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుకు చెందిన ఇషాన్ కిషన్, శివాంగ్ కుమార్ లేదా దేశీయ పేసర్, ఒక ఓవర్‌సీస్ పేసర్‌ను జట్టులోకి తెచ్చుకునేందుకు ప్రయత్నాలు మొదలు పెట్టినట్లు ప్రచారం జరుగుతోంది. టీమిండియా మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ ఈ ట్రేడ్ డీల్ గురించి తన యూట్యూబ్ ఛానెల్ వేదికగా చెప్పడం తీవ్ర చర్చనీయాంశమైంది. 'సీఎస్‌కే, కేకేఆర్ కాకుండా ముంబై ఇండియన్స్ ఇతర జట్ల వైపు కూడా చూడవచ్చుహార్దిక్ పాండ్యాకు బదులుగా ఒక భారతీయ బ్యాటర్, ఒక విదేశీ/భారతీయ బౌలర్ కోసం సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో ముంబై డీల్‌కు ప్రయత్నించవచ్చు.

# వర్షాభావంపై అప్రమత్తంగా ఉండాలి

- **ప్రత్యామ్నాయ పంటలపై రైతులకు అవగాహన కల్పించాలి: కలెక్టర్ అంకిత్**



**భద్రాద్రి జిల్లా బ్యూరో తరంగాలు న్యూస్ ఆగస్టు 7:** వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని నీటి లభ్యతకు అనుగుణంగా ప్రత్యామ్నాయ పంటలు, ఆరుతడి పంటల సాగును ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. రైతులకు క్షేత్రస్థాయిలో విస్తృత అవగాహన కల్పించాలని, వర్షపు నీటిని ఒడిసిపట్టేందుకు పంట కుంటల నిర్మాణాన్ని ప్రోత్సహించాలని సూచించారు. వానాకాలం పంటల సాగు, నీటి లభ్యత, ప్రత్యామ్నాయ పంటలు, స్మార్ట్ రేషన్ కార్డులు, కొత్త సామాజిక భద్రతా పింఛన్లు, వన మహోత్సవంపై శుక్రవారం హైదరాబాద్ నుంచి మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు జిల్లా కలెక్టర్లతో వీడియో సమావేశం నిర్వహించారు. భద్రాద్రి కొత్తగూడెం నుంచి కలెక్టర్ అంకిత్, అదనపు కలెక్టర్లు, జిల్లా అధికారులు పాల్గొన్నారు. వర్షపాతం తగ్గే పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని వచ్చే వేసవి వరకు తాగునీటి అవసరాలను పరిగణనలోకి తీసుకుని తక్కువ నీటితో సాగయ్యే పంటలను ప్రోత్సహించాలని మంత్రులు సూచించారు. కాలువల కింద వరి సాగు చేసే ప్రాంతాల్లో నీటి లభ్యతపై రైతులకు ముందస్తు సమాచారం ఇవ్వాలని, ఈ నెల 8న నీటిపారుదల సలహా మండలి సమావేశాలు నిర్వహించి స్థానిక పరిస్థితులకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకోవాలని ఆదేశించారు.

### రేషన్ కార్డులు.. పింఛన్లు

ఆగస్టు 15 నుంచి స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీకి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని, అర్హులైన ప్రతి ఒక్కరికీ కొత్త సామాజిక భద్రతా పింఛన్లు అందేలా చర్యలు వేగవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. వన మహోత్సవంలో నాటిన మొక్కల సంరక్షణకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు.

### నీటి లభ్యతపై నిరంతర పర్యవేక్షణ

వీడియో సమావేశం అనంతరం జిల్లా అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. మండలాల వారీగా వర్షపాతం, నీటి లభ్యత, పంటల సాగు పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. భూగర్భ జలాల పరిరక్షణ, నీటి పొదుపు, పంటల వైవిధ్యీకరణపై రైతులకు అవగాహన కల్పించాలని, ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జడ్పీ సీఈవో నాగలక్ష్మి, జిల్లా పంచాయతీ అధికారి అనూష, జిల్లా ప్రణాళిక అధికారి సునీత, ఉద్యానవన శాఖ అధికారి కిషోర్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## టి ఆర్ టి యు టి ఎస్ మండల శాఖ అధ్యక్షులుగా కానూరు సీతారామయ్య, ప్రధాన కార్యదర్శిగా ఉగ్గే రామారావు

**జఫర్గడ్ ప్రతినిధి, ఆగష్టు 7,(తరంగాలు):** టి ఆర్ టి యు టి ఎస్ మండల శాఖ సర్వసభ్య సమావేశమును స్థానిక జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో నిర్వహించినారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి నూకల ఎల్లారెడ్డి తెలిపినారు. మండల శాఖ అధ్యక్షులుగా కానూరు సీతారామయ్య, ప్రధాన కార్యదర్శిగా ఉగ్గే రామారావు, అసోసియేటెడ్ అధ్యక్షులుగా టి. వెంకటేశ్వర్లు, మహిళా అసోసియేట్ అధ్యక్షురాలుగా శోభారాణి, ఉపాధ్యక్షులుగా త్రివేణి, భీమ్ రావ్, కార్యదర్శులుగా శివరాణి, జ్యోతి ,టి రమేష్ ,ఎం శ్రీనివాస్ లు ఎన్నికయ్యారు. ముఖ్యఅతిథి నూకల ఎల్లారెడ్డి మాట్లాడుతూ సెప్టెంబర్ 1వ తేదీన రాష్ట్ర స్థాయిలో నిర్వహించే మహాధర్నా లో ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమమును విజయవంతం చేయవల చేయాలని పిలుపునిచ్చారు ఈ సమావేశంలో రాష్ట్ర బాధ్యులు సదానందం, శ్రావణ్ కుమార్ , పెద్ది రెడ్డి ,సుధాకర్, శ్రీనివాస్ తదితర ఉపాధ్యాయులు పాల్గొనినారు.

జాతీయ దిన పత్రిక
తరంగాలు

# యాకయ్య కుటుంబానికి 3వ డివిజన్ కౌన్సిలర్ గుజ్జ వీర రాఘవరావు చేయూత

•75 కిలోల బియ్యం, ఆర్థిక సహాయం అందజేత



**వర్ధన్నపేట ప్రతినిధి, ఆగస్టు 7,తరంగాలు :** మున్సిపల్ పట్టణ కేంద్రంలోని 3వ డివిజన్‌కు చెందిన కొండేటి యాకయ్య (80) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన మృతితో విషాదంలో ఉన్న కుటుంబ సభ్యులను స్థానిక బీఆర్ఎస్ పార్టీ 3వ డివిజన్ కౌన్సిలర్ గుజ్జ వీర రాఘవరావు, బీఆర్ఎస్ నాయకులతో కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా యాకయ్య కుటుంబ సభ్యులకు 75 కిలోల బియ్యంతో పాటు ఆర్థిక సహాయం అందజేసి కుటుంబానికి అండగా నిలిచారు. బాధిత కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీతో పాటు వ్యక్తిగతంగా కూడా ఎల్లప్పుడూ అండగా ఉంటానని గుజ్జ వీర రాఘవరావు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గోధుమల మధుసూదన్, మండల అధ్యక్షులు తూళ్ల కుమారస్వామి, పట్టణ మాజీ ప్రధాన కార్యదర్శి డా. కొండేటి శ్రీనివాస్, పట్టణ సోషల్ మీడియా కన్వీనర్ సిలివేరు శ్రీధర్ యాదవ్, 3వ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొండేటి సుధాకర్, 11వ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మైస వీరేందర్, 3వ డివిజన్ నాయకులు ఐత ఎల్లయ్య, గబ్బేట బాబు, బాల్లే రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి అండగా కత్తి సుధీర్ గౌడ్

•అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం రూ.20,000 ఆర్థిక సహాయం అందజేత



**ఐనవోలు, ఆగస్టు 7, తరంగాలు :**బాధిత కుటుంబానికి ఐనవోలు మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి సుధీర్ గౌడ్ అండగా నిలిచారు. ఐనవోలు మండలం పున్నేలు గ్రామంలో ప్రహరీ గోడ కూలి లక్ష్మీకాంతమ్మ (70) మృతి చెందిన ఘటన స్థానికంగా విషాదాన్ని నింపింది. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కే. దిలీప్ రాజ్ ఆదేశాల మేరకు ఐనవోలు మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి సుధీర్ గౌడ్ మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి, అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం రూ.20,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ నాయకులు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా జేబీఎం చైర్మన్ జన్నపు రెడ్డి రుగ్వేద్ రెడ్డి, ఐనవోలు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మోహన్ గౌడ్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు రాయపురం సాంబయ్య, బొల్ల ఇలయ్య, రావుల రాజు, బొల్ల ఉప్పలయ్య, కత్తి రాజు, చేవ్వ లోకేష్, బొల్లపెల్లి రాజు, ఎల్లందుల ఎలీషా తదితరులు పాల్గొన్నారు.

# ఆపదలో ఉన్నవారికి అండగా ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్

• ఆసుపత్రికి వెళ్లి ఆర్థిక సహాయం అందజేసిన పరుపాటి శ్రీనివాస్ రెడ్డి

**రాయపర్తి, ఆగస్టు 8 (తరంగాలు ప్రతినిధి):**
ఆపదలో ఉన్నవారికి అండగా నిలుస్తూ, అవసరమైన ప్రతి సందర్భంలో తన వంతు సహాయాన్ని అందిస్తూ ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి నిస్వార్థ సేవకు నిదర్శనంగా నిలిస్తున్నారు. శుక్రవారం రాయపర్తి మండలం శివరామపురం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ మాజీ గ్రామ పార్టీ అధ్యక్షుడు చెడుపాక (సుతారి) యాకయ్య భార్య చెడుపాక యాకలక్ష్మి గత 15 రోజులుగా హైదరాబాద్ సూరారం సమీపంలోని మల్లారెడ్డి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న పరుపాటి శ్రీనివాస్ రెడ్డి ఆసుపత్రికి వెళ్లి ఆమెను పరామర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేసి శ్రీనివాస్ రెడ్డి తన మానవత్వాన్ని చాటుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చెడుపాక కుమారస్వామి, వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




# టీపీసీసీ మీడియా కమిటీ చైర్మన్‌గా కిరణ్ కుమార్



•నియామకంపై కాంగ్రెస్ అధిష్ఠానానికి కృతజ్ఞతలు
•ఢిల్లీలో బీఆర్ఎస్‌పై విమర్శలు
•తప్పుడు ప్రచారాలను తిప్పికొట్టాలని పిలుపు
•తెలంగాణ హక్కుల కోసం పోరాటం కొనసాగుతుందని వ్యాఖ్య

**న్యూఢిల్లీ, ఆగస్టు 7 (తరంగాలు ప్రతినిధి):** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మీడియా కమిటీ చైర్మన్‌గా నియమితులైన చామల కిరణ్ కుమార్ తనపై నమ్మకం ఉంచిన కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, కే.సి. వేణుగోపాల్‌తో పాటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఢిల్లీలో మీడియాతో మాట్లాడిన కిరణ్ కుమార్, బీఆర్ఎస్ పార్టీపై తీవ్ర విమర్శలు గుప్పించారు. వరుస ఎన్నికల్లో ప్రజలు తిరస్కరించిన తర్వాత బీఆర్ఎస్ పూర్తిగా సామాజిక మాధ్యమాలకే పరిమితమైన పార్టీగా మారిందని వ్యాఖ్యానించారు. ప్రజా సమస్యలపై స్పందించకుండా తప్పుడు ప్రచారాలకు పాల్పడుతోందని ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై అసత్య ప్రచారాలు నిర్వహిస్తూ ప్రజల దృష్టిని మళ్లించే ప్రయత్నం జరుగుతోందని ఆయన అన్నారు. గత పదేళ్ల పాలనలో జరిగిన వైఫల్యాలు, ప్రశ్నాపత్రాల లీకేజీలు వంటి అంశాల నుంచి దృష్టి మళ్లించేందుకే ఈ ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. తెలంగాణ ప్రయోజనాల పరిరక్షణలో కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని కిరణ్ కుమార్ పేర్కొన్నారు. గోదావరి జలాలు, బనకచర్ల అంశాల్లో తెలంగాణ హక్కులను కాపాడేందుకు కేంద్రంతో పోరాడి రాష్ట్ర ప్రయోజనాలను రక్షించినట్లు తెలిపారు. ప్రజల ప్రయోజనాలే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు గ్రామస్థాయి నుంచి ప్రజల్లోకి వెళ్లి ప్రభుత్వ కార్యక్రమాలను వివరించాలని ఆయన పిలుపునిచ్చారు. తప్పుడు ప్రచారాలను సమర్థవంతంగా ఎదుర్కొంటూ వాస్తవాలను ప్రజలకు



తెలియజేయాలని సూచించారు. పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం పనిచేస్తోందని కిరణ్ కుమార్ తెలిపారు. తెలంగాణ భవిష్యత్తు కోసం చేపడుతున్న కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం తమ బాధ్యత అని పేర్కొన్నారు. కాంగ్రెస్ శ్రేణులు ఐక్యంగా పనిచేసి ప్రజల విశ్వాసాన్ని మరింత బలపరచాలని పిలుపునిచ్చారు.

# కేంద్ర నిధులు క్రెడిట్ మాత్రం ఎమ్మెల్యేదా..

• ఎయిర్టెల్ వరంగల్ అభివృద్ధికి కేంద్రం కొండంతా అండ
•కేంద్ర నిధులకు రాష్ట్ర ప్రభుత్వం క్రెడిట్ కొట్టేస్తోంది
• నగర అభివృద్ధికి నాయిని నాగేందర్ రెడ్డి చేసింది శూన్యం
• ఎమ్మెల్యే ఏటీవల ప్రారంభించిన పనులు కూడా కేంద్రం ఇచ్చిన నిధులే
•వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డిపై బీజేపీ రాష్ట్ర నాయకురాలు రావు పద్మారెడ్డి ఫైర్

**వరంగల్ ప్రతినిధి , ఆగస్టు 8 (తరంగాలు ):** వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తీరుపై బీజేపీ రాష్ట్ర నాయకురాలు, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కాంటెస్టెడ్ కాండిడేట్ రావు పద్మారెడ్డి తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. కేంద్ర ప్రభుత్వం మంజూరు చేస్తున్న నిధులతో జరుగుతున్న అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే క్రెడిట్ కొట్టేస్తున్నారని ఆరోపించారు. శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలకే పరిమితమై, నగరంలోని ప్రధాన సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యేగా చేసిందేమీ లేదని విమర్శించారు.

### వరంగల్ అభివృద్ధికి కేంద్రం వేల కోట్ల నిధులు

ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం గ్రేటర్ వరంగల్ సమగ్ర అభివృద్ధికి భారీగా నిధులు మంజూరు చేసిందని రావు పద్మారెడ్డి తెలిపారు. స్మార్ట్ సిటీ పథకం ద్వారా సుమారు రూ.500 కోట్లతో నయీమ్‌నగర్ నాలా, 100 ఫీట్ రోడ్ డక్ట్, ప్రధాన రహదారులు, పబ్లిక్ గార్డెన్, సెంట్రల్, రీజినల్ లైబ్రరీల పునర్నిర్మాణం,



సెంట్రల్ లైటింగ్, జంక్షన్ల అభివృద్ధి, వడ్డేపల్లి చెరువు కట్ట అభివృద్ధి వంటి పనులు చేపట్టినట్లు వివరించారు.

### రైల్వే ప్రాజెక్టులకు భారీ కేటాయింపులు

కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీకి రూ.521.36 కోట్లు, కాజీపేట స్టేషన్ అభివృద్ధికి రూ.24.45 కోట్లు, విజయవాడ--బల్లార్షా మూడో రైల్వే లైన్‌కు సుమారు రూ.4,850 కోట్లకు పైగా, కాజీపేట బైపాస్ లైన్‌కు రూ.125 కోట్లు కేంద్రం మంజూరు చేసిందని తెలిపారు. మామునూరు విమానాశ్రయం మొదటి విడత పనులకు రూ.500 కోట్లు, ఔటర్ రింగ్ రోడ్ నార్త్‌సైడ్ నిర్మాణానికి రూ.30 కోట్లు కేటాయించినట్లు పేర్కొన్నారు. పీఎం ఈ-బస్ పథకం కింద నగర రవాణా కోసం తొలుత 100 విద్యుత్ బస్సులు, ఇటీవల మరో 100 విద్యుత్ బస్సులు మంజూరయ్యాయని తెలిపారు.

### 62,937 మంది వీధి వ్యాపారులకు రుణాలు

పీఎం స్వనిధి పథకం ద్వారా 62,937 మంది వీధి వ్యాపారులకు రూ.117.56 కోట్ల రుణాలు అందించినట్లు చెప్పారు. హృదయ్ పథకం కింద రూ.33 కోట్లు, అమృత్ పథకం ద్వారా తాగునీటి సరఫరాకు రూ.274.25 కోట్లు, అర్బన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అండ్ ఛాలెంజ్ ఫండ్ ద్వారా రూ.1,550 కోట్లకు పైగా నిధులు మంజూరయ్యాయని వివరించారు.

### రూ.50 లక్షల పనులకు కూడా కేంద్ర నిధులే

నగరంలో ప్రస్తుతం జరుగుతున్న రోడ్లు, డ్రైనేజీలు, స్మశానవాటికల నిర్మాణం వంటి అనేక అభివృద్ధి పనులకు కేంద్ర ఆర్థిక సంఘం నిధులే ఆధారమని రావు పద్మారెడ్డి పేర్కొన్నారు. రెండు రోజుల క్రితం దర్గాలో ఎమ్మెల్యే ప్రారంభించిన రూ.50 లక్షల సీసీ రోడ్లు, సీసీ డ్రైనేజీ పనులు కూడా 15వ ఆర్థిక సంఘం నిధులతోనే చేపట్టినవని స్పష్టం చేశారు.

### హామీల అమలులో ప్రభుత్వం విఫలం

ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే పూర్తిగా విఫలమయ్యారని రావు పద్మారెడ్డి ఆరోపించారు. ప్రజలు ఎదుర్కొంటున్న తీవ్రమైన సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించి పరిష్కార చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కేంద్రం ఇస్తున్న వేల కోట్ల నిధులను మళ్లించడం, వాటి క్రెడిట్‌ను తమ ఖాతాలో వేసుకోవడం మానుకుని అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని ఆమె సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం కొనసాగితే బీజేపీ ప్రజల పక్షాన నిలబడి నిరంతర పోరాటాలు చేపడుతుందని హెచ్చరించారు. ప్రజల సంక్షేమం, వరంగల్ నగర అభివృద్ధే బీజేపీ ప్రధాన లక్ష్యమని రావు పద్మారెడ్డి స్పష్టం చేశారు.

# భర్త హత్యకు భార్య కుట్ర..?



•మరో వ్యక్తితో చాటింగ్..
•'ప్రమాదంలా' మర్డర్ చేయాలనే ప్లాన్?
•వాట్సాప్,ఇన్‌స్టాగ్రామ్ స్క్రీన్‌షాట్లతో పోలీసులను ఆశ్రయించిన భర్త
• భార్య,మరో వ్యక్తిపై సంచల ఆరోపణలు
•జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేసిన పోలీసులు

**ఖమ్మం, ఆగస్టు 7 (తరంగాలు ప్రతినిధి):**
భార్య, ఆమెకు పరిచయం ఉన్న మరో వ్యక్తి కలిసి తనను హత్య చేయించేందుకు కుట్ర పన్నారని ఓ భర్త చేసిన ఆరోపణలు మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మండలంలో కలకలం రేపాయి. భార్య మొబైల్‌లో కనిపించిన వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్ చాటింగ్ ఆధారంగా తనకు ప్రాణహాని ఉందని ఆరోపిస్తూ పోలీసులను ఆశ్రయించాడు. డోర్నకల్ మండలం చిలుకోడు గ్రామానికి చెందిన గాదే రాజేశ్వరరావు ఖమ్మంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో ఉద్యోగం చేస్తున్నాడు. 2016లో వివాహం కాగా.. వీరికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. గత నెల 27న ఇంటికి వెళ్లిన సమయంలో తన భార్య మరో వ్యక్తితో చనువుగా ఉండటాన్ని గమనించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఈ విషయాన్ని కుటుంబ పెద్దల సమక్షంలో చర్చించేందుకు మరుసటి రోజు తన అన్నను తీసుకురావడానికి వెళ్లినట్లు తెలిపాడు. తిరిగి వస్తుండగా భార్యతో కనిపించిన వ్యక్తి తనను వెంబడించాడని, పట్టుకునే ప్రయత్నం చేయగా తప్పించుకుని వెళ్లిపోయాడని పేర్కొన్నాడు. అనుమానం పెరగడంతో భార్య మొబైల్‌లోని సందేశాలను పరిశీలించగా.. తనను ఇంట్లో కాకుండా బయట ప్రమాదంలా కనిపించేలా హత్య చేయాలనే ఉద్దేశంతో భార్య, పురిమెట్ల సైదులు మధ్య చాటింగ్ జరిగినట్లు గుర్తించానని ఆరోపించాడు. వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్



చాటింగ్ స్క్రీన్‌షాట్లను పోలీసులకు అందజేశాడు. జీరో ఎఫ్ఐఆర్.. దర్యాప్తు షురూతన ప్రాణాలకు ముప్పు ఉందంటూ ఈ నెల 1న డోర్నకల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేసి కేసును ఖమ్మం రూరల్ పోలీస్‌స్టేషన్‌కు బదిలీ చేశారు. తాజాగా బాధితుడు ఖమ్మం రూరల్ పోలీసులను కలిసి పూర్తి వివరాలు అందించాడు. ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసి అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు. అయితే భార్య, మరో వ్యక్తిపై చేసిన ఆరోపణలు నిజమా? కాదా? అనేది దర్యాప్తు పూర్తయిన తర్వాతే తేలుతుందని పోలీసులు స్పష్టం చేశారు.

## ఏనుమాముల ఈవీఎం భద్రపరిచే గదిని పరిశీలించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద





**వరంగల్ ప్రతినిధి , ఆగస్టు 7, తరంగాలు** : వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద శుక్రవారం ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డులోని ఈవీఎం భద్రపరిచే గదిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఈవీఎంల భద్రత, స్ట్రాంగ్ రూమ్‌లో చేపడుతున్న భద్రతా ఏర్పాట్లు, సీసీ కెమెరాల పనితీరు తదితర అంశాలను పరిశీలించారు. ఈవీఎంల భద్రత విషయంలో ఎన్నికల సంఘం నిబంధనలను కచ్చితంగా పాటించాలని అధికారులను ఆదేశించారు. స్ట్రాంగ్ రూమ్ పరిసరాల్లో నిరంతర పర్యవేక్షణ ఉండేలా చర్యలు చేపట్టాలని సూచించారు. స్ట్రాంగ్ రూమ్ పర్యవేక్షణలో అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ పరిశీలనలో అదనపు కలెక్టర్ రెవెన్యూ జి సంధ్యారాణి, వరంగల్ తహసిల్దార్ శ్రీకాంత్, ఎలక్షన్ సూపరిండెంట్ రజిని, తదితరులు పాల్గొన్నారు.

# మహిళ సాధికారతకు ప్రభుత్వం పెద్దపీట





**• మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**

**వరంగల్ ప్రతినిధి, ఆగస్టు 7,తరంగాలు** : కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయడమే ప్రభుత్వ లక్ష్యమని వర్ధన్నపేట ఎమ్మెల్యే,విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు అన్నారు. శుక్రవారం ఎర్రగట్టుగుట్ట వెంకటేశ్వర కళ్యాణ మండలంలో 65,66వ డివిజన్లకు చెందిన మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల అభ్యున్నతికి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని. గ్రామీణ,పట్టణ ప్రాంతాల్లో మహిళల జీవిత స్థాయిని మెరుగుపరచడానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రయత్నాలు చేస్తోందని ఆయన తెలిపారు. రాష్ట్రంలో మహిళా సాధికారత, స్వయం సహాయక సంఘాల అభివృద్ధి కోసం ఈ పథకాన్ని ప్రభుత్వం చేపట్టిందన్నారు. అర్హులైన పేద మహిళలకు, మహిళా సంఘాల సభ్యులకు ఈ చీరలను అందజేస్తామన్నారు. అర్హులైన ప్రతీ మహిళకు ఇందిరమ్మ చీరలు పంపిణీ అయ్యేలా పారదర్శకంగా, ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని అధికారులకు సూచించారు. కుటుంబ అభ్యున్నతిలో మహిళలే కీలకమని,భవిష్యత్ తరాల బాగు కోసం పిల్లలను చక్కగా చదివించాలని హితువు పలికారు. రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్లు తదితర వాటిని ప్రభుత్వం మహిళల పేరుతోనే మంజూరు చేస్తోందని, మహిళల అభ్యున్నతికి పెద్దపీట వేస్తోందని అన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో 66వ డివిజన్ అధ్యక్షులు కిరణ్ ,65వ డివిజన్ అధ్యక్షులు సునీల్,ఆత్మకూరు మార్కెట్ వైస్ చైర్మన్ తిరుపతి,మండల అధ్యక్షులు అశోక్ కుమార్,మహిళ అధ్యక్షురాలు జోరిక పూల,మహిళ ఉప అధ్యక్షురాలు స్వాతి,మాజీ మండల అధ్యక్షులు మహేందర్ రెడ్డి,సీనియర్ నాయకులు వీసం సురేందర్ రెడ్డి,వంగపహడ్ పాక్స్ చైర్మన్ మెరుగు రాజేష్ గౌడ్,మండల,డివిజన్ స్థాయి నాయకులు, కార్యకర్తలు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి నిరంతర ప్రక్రియ

**•సిసి రోడ్లు,డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే నాగరాజు**



**వరంగల్ ప్రతినిధి, ఆగస్టు 7,తరంగాలు** : అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని వర్ధన్నపేట నియోజకవర్గానికి అన్ని రంగాల్లో అభివృద్ధి పరచాలన్నదే తన సంకల్పమని వర్ధన్నపేట ఎమ్మెల్యే,విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు అన్నారు. శుక్రవారం 1వ డివిజన్లోనిబాలాజీనగర్, శ్రీనివాస్ కాలనీనందనగర్ పద్మావతినగర్,దుర్గకాలనిలోని 2 కోట్ల 65 లక్షల రోడ్లు,డ్రైనేజీ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఎక్కడికక్కడ అభివృద్ధి పనులు నిలిచిపోయాయని, ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే విద్య,వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నట్లు గుర్తుచేశారు. ఇది వరకు కాలనీలలో సీసీ రోడ్డు, డ్రైనేజీలు ఇబ్బందులు పడ్డారని, ఇప్పుడు కాలనీల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులు వేగంగా సాగుతున్నాయన్నారు. గతంలో నిర్లక్ష్యానికి గురైన డ్రైనేజీ,రోడ్ల సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ కాలనీలను సుందరంగా తీర్చిదిద్దుతున్నామని అన్నారు. డ్రైనేజీ వ్యవస్థ బలోపేతం అయితేనే పరిసరాలు పరిశుభ్రంగా, ఆరోగ్యకరంగా ఉంటుందన్నారు. ప్రజా పాలనలో రాష్ట్రం అభివృద్ధిలో ముందడుగులు వేస్తూ, సీఎం రేవంత్ రెడ్డి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేదలకు అండగా నిలుస్తుండన్నారు. ఈ కార్యక్రమంలో 1వ డివిజన్ అధ్యక్షులు చిర్ర రాము గౌడ్,జిల్లా కార్యదర్శి ఏరుకొండ శ్రీనివాస్, పాక్స్ చైర్మెన్ మెరుగు రాజేష్ గౌడ్,సీనియర్ నాయకులు దేవరకొండ అనిల్,గడ్డం శివరాం,పొన్నాల రఘు,గంట రాజిరెడ్డి,మూల తిరుపతిరెడ్డి,రవియాదవ్, ఐలయ్య,రమేష్,మండల సీనియర్ నాయకులు, కార్యకర్తలు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# కేసముద్రం కాంగ్రెస్‌కు
# “కొత్త సారధి.. సమ్మి గౌడ్’

**•మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా చిలువేరు సమ్మి గౌడ్ నియామకం**
**•నిజాయితీ,నిస్వార్థానికి నిలువుటద్దం..**
**‘•‘పదవి కోసం కాదు.. ప్రజాసేవ కోసమే పనిచేస్తా”**
**•“24 గంటలు కార్యకర్తలకు అందుబాటులో ఉంటా..**
**• పార్టీ బలోపేతమే నా లక్ష్యం”**
**•అధిష్టానానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన సమ్మి గౌడ్**



**కేసముద్రం, ఆగస్టు 7,తరంగాలు ప్రతినిధి** :కేసముద్రం కాంగ్రెస్‌కు “కొత్త సారథి”..గా సమ్మి గౌడ్ పేరును శుక్రవారం కాంగ్రెస్ అధిష్టానం ప్రకటించింది.
కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా చిలువేరు సమ్మి గౌడ్ నియమితులయ్యారు. పార్టీ అధిష్టానం తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతను అంకితభావంతో నిర్వహిస్తానని ఆయన తెలిపారు. తన నియామకానికి సహకరించిన పార్టీ అధిష్టానానికి, నాయకులకు, కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.
నిజాయితీ, నిస్వార్థానికి నిలువుటద్దంగా పేరొందిన సమ్మి గౌడ్‌కు మండల పార్టీ అధ్యక్ష బాధ్యతలు అప్పగించడంతో కాంగ్రెస్ శ్రేణుల్లో నూతన ఉత్సాహం నెలకొంది. పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతానని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా సమ్మి గౌడ్ మాట్లాడుతూ.. పార్టీ పదవిని హోదాగా భావించకుండా ప్రజలకు సేవ చేసే బాధ్యతగా భావిస్తున్నానని అన్నారు. మండలంలోని ప్రతి కాంగ్రెస్ కార్యకర్తను కలుపుకుంటూ, అందరి సహకారంతో పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. కార్యకర్తల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ, వారి సమస్యలకు అండగా నిలుస్తానని చెప్పారు. 24 గంటలు కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ.. పార్టీ కోసం పనిచేసే ప్రతి ఒక్కరికి తన వంతు సహకారం అందిస్తానని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను, ప్రభుత్వ ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడంతో పాటు, గ్రామస్థాయి నుంచి పార్టీని మరింత పటిష్టం చేసేందుకు కృషి చేస్తానని సమ్మి గౌడ్ తెలిపారు. “ప్రతి కార్యకర్త నా కుటుంబ సభ్యుడే.. కార్యకర్తల బలం, నాయకుల మార్గదర్శకత్వంతో కేసముద్రం మండలంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడమే నా ప్రధాన లక్ష్యం” అని ఆయన పేర్కొన్నారు.

# ‘కొరియన్ కనకరాజు’కు అదిరిపోయే ఆరంభం

వరుణ్ తేజ్ హీరోగా నటించిన హారర్ కామెడీ ఎంటర్‌టైనర్ ‘కొరి యన్ కనకరాజు’ బాక్సాఫీస్ వద్ద శుభారంభం చేసింది. వినూత్నమైన ప్రచారంతో విడుదలకు ముందే మంచి హైప్ సంపాదించుకున్న ఈ చిత్రం, ఇప్పుడు బలమైన అడ్వాన్స్ బుకింగ్స్, ప్రీమియర్ షోల నుంచి వచ్చిన మంచి టాక్‌తో మంచి వసూళ్ల దిశగా దూసుకెళతోంది. వరుస పరాజయాల తర్వాత వరుణ్ తేజ్ కెరీర్‌కు ఈ సినిమా విజయం అత్యంత కీలకంగా మారింది. సినిమాపై ప్రేక్షకుల్లో ఉన్న ఆసక్తికి అడ్వాన్స్ బుకింగ్స్ అద్దం పట్టాయి. ముఖ్యంగా చివరి 24 గంటల్లో టికెట్ల అమ్మకాలు భారీగా పెరిగాయి. ప్రముఖ ఆన్‌లైన్ టికెటింగ్ ప్లాట్‌ఫామ్ బుక్‌మైషోలో మాత్రమే సుమారు 33 వేలకు పైగా టికెట్లు అమ్ముడవడం విశేషం. దీనికి తోడు విడుదలకు ముందు రోజు హైదరాబాద్ సహా పలు నగరాల్లో ఏర్పాటు చేసిన పెయిడ్ ప్రీమియర్ షోలకు అద్భుతమైన స్పందన లభించింది. చాలా షోలు హౌస్‌ఫుల్ కాగా, సినిమా చూసిన ప్రేక్షకులు సోషల్ మీడియా వేదికగా ప్రశంసలు కురిపిస్తున్నారు. ముఖ్యంగా వరుణ్ తేజ్ కామెడీ టైమింగ్, ఆయన నటన సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలిచాయని ప్రేక్షకులు అభిప్రాయపడుతున్నారు. సినిమాలోని కొన్ని కామెడీ సన్నివేశాలు థియేటర్లలో కడుపుబ్బా నవ్విస్తున్నాయని, హారర్‌తో కూడిన వినోదం బాగా వర్కౌట్ అయిందని పాజిటివ్ ఫీడ్‌బ్యాక్ వస్తోంది. ప్రమోషన్ల సమయంలో వరుణ్ తేజ్ వ్యక్తం చేసిన ధీమాకు తగ్గట్టుగానే సినిమా ఉందని ఫ్యాన్స్ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం బాక్సాఫీస్ వద్ద పెద్ద సినిమాల నుంచి గట్టి పోటీ లేకపోవడం కూడా ‘కొరియన్ కనకరాజు’కు కలిసొచ్చే అంశంగా ట్రేడ్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. ఈ సానుకూల పరిస్థితుల్లో తొలి వారాంతంలో సినిమా భారీ వసూళ్లను నమోదు చేసే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. మొత్తంగా మంచి బజ్, పాజిటివ్ టాక్‌తో మొదలైన ‘కొరియన్ కనకరాజు’ వరుణ్ తేజ్‌కు చాలా కాలంగా ఎదురుచూస్తున్న విజయాన్ని అందిస్తుందో లేదో చూడాలి.

THARANGALU DAILY NEWS
శనివారం , 08 ఆగస్టు , 2026
జాతీయ దిన పత్రిక
తరంగాలు

## ఓటీటీ లోకి జన నాయగన్




తమిళనాడు ముఖ్యమంత్రి, కోలీవుడ్ సూపర్ స్టార్ దళపతి విజయ్ నటించిన ఆఖరి చిత్రం 'జన నాయగన్' (తెలుగులో 'జన నాయకుడు'). రాజకీయాల్లోకి పూర్తిస్థాయిలో అడుగుపెట్టడానికి ముందు విజయ్ నటించిన సినిమా కావడంతో, మొదటి నుంచి ఈ ప్రాజెక్ట్‌పై దేశవ్యాప్తంగా భారీ అంచనాలు నెలకొన్నాయి. వాస్తవానికి ఈ ఏడాది సంక్రాంతికి విడుదల కావాల్సిన ఈ సినిమా సెన్సార్ వివాదాలు, తదితర కారణాల వల్ల పలుమార్లు వాయిదా పడుతూ వచ్చింది. ఎట్టకేలకు అన్ని అడ్డంకులను దాటుకుని జూలై 23న ప్రపంచవ్యాప్తంగా భారీ స్థాయిలో థియేటర్లలో విడుదలైంది. మొదటి షో నుంచే మిక్స్‌డ్ టాక్ సొంతం చేసుకున్నప్పటికీ, విజయ్ క్రేజ్ కారణంగా ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద చెప్పుకోదగిన కలెక్షన్స్ రాబట్టింది. ఇప్పుడీ సినిమా ఓటీటీ ఎంట్రీ ఇవ్వడానికి రెడీ అయింది. 'జన నాయగన్' డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ 'జీ5' ఫ్యాన్సీ రేటుకు దక్కించుకుంది. లేటెస్ట్ రిపోర్ట్స్ మేరకు, ఈ సినిమా ఆగస్టు 21వ తేదీ నుంచి జీ5 లో స్ట్రీమింగ్ కానున్నట్లు తెలుస్తోంది. ఒరిజినల్ తమిళ వెర్షన్‌తో పాటు తెలుగు, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో ఒకేసారి ఈ చిత్రాన్ని అందుబాటులోకి తీసుకురానున్నారు. త్వరలోనే దీనిపై ఓటీటీ సంస్థ నుంచి అధికారిక ప్రకటన రానుంది. మాస్ చిత్రాల దర్శకుడు హెచ్. వినోద్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ భారీ యాక్షన్ డ్రామాను కేవీఎన్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై వెంకట్ కె. నారాయణ దాదాపు రూ.500 కోట్ల భారీ బడ్జెట్‌తో నిర్మించారు. ఈ సినిమాలో పూజా హెగ్డే హీరోయిన్‌గా నటించగా, మమితా బైజు ఒక ముఖ్యమైన పాత్రలో ఆకట్టుకుంది. బాలీవుడ్ నటుడు బాబీ డియోల్ పవర్‌ఫుల్ విలన్‌గా మెప్పించారు. వీరితో పాటు ప్రకాష్ రాజ్, ప్రియమణి, గౌతమ్ వాసుదేవ్ మీనన్, నాజర్, నరైన్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. రాక్ స్టార్ అనిరుధ్ రవిచందర్ ఈ సినిమాకు సంగీతం అందించారు.

### అమ్మాయిలు ఇండస్ట్రీకి రావొద్దు

సినీ రంగుల ప్రపంచంలో వెలుగొందాలని.. డబ్బు, పేరు సంపాదించాలని ఎన్నో కలలతో హైదరాబాద్, చెన్నై, ముంబై రైళ్లు ఎక్కేస్తారు యువతీ, యువకులు. అయితే ఇక్కడికి వచ్చాక కానీ ఇండస్ట్రీ లోతు ఎంతో తెలియదు. ప్రతిభ ఉన్నప్పటికీ ఎన్నో అడ్డంకులు, అవరోధాలు, వెనక్కి లాగే వాళ్లను దాటుకుని అవకాశాలు రాబట్టడం అంత సులభం కాదు. ఇక అమ్మాయిలను అవకాశాల పేరుతో ట్రాప్ చేసే క్యాస్టింగ్ కౌచ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఇండస్ట్రీలో చీకటి కోణాలను ఎందరో నటీనటులు బయటపెట్టారు.కొన్నేళ్ల క్రితం చెలరేగిన మీటూ ఉద్యమం భారతీయ చిత్ర పరిశ్రమను ఒక కుదుపు కుదిపింది. టాలీవుడ్ నుంచి బాలీవుడ్ వరకు ఎందరో పెద్ద మనుషుల బాగోతాలు బయటపడ్డాయి. ఇండస్ట్రీలో ఆడవాళ్లకు అవకాశాలు రావాలంటే కమిట్మెంట్ ఇవ్వాల్సిందేనని వర్ధమాన నటీమణులతో పాటు స్టార్ హీరోయిన్లు కూడా చెప్పుకొచ్చారు. తాజాగా సినీరంగంలో క్యాస్టింగ్ కౌచ్ గురించి ఓ సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్ సంచలన వ్యాఖ్యలు చేసింది. దీనికి సంబంధించిన వీడియో వైరల్ అవుతోంది. ఈ వివరాల్లోకి వెళితే.ఎవరైనా మన ఇన్‌స్టాగ్రామ్ కానీ, యూట్యూబ్ కానీ చూసి మీకు సినిమాలలో ఆఫర్లు ఇస్తాము, ఫోక్ సాంగ్‌లో ఆఫర్ ఇస్తాము, షార్ట్ ఫిల్మ్‌లో ఆఫర్ ఇస్తాము, సీరియల్స్‌లో ఆఫర్ ఇస్తాము అంటే నమ్మి ఎగేసుకుని నాలాగా మాత్రం రాకండి. ఎందుకంటే ప్రతివాడు కమిట్‌మెంట్ లేనిదే ఏ ఒక్కడు కూడా ఏ ఒక్క దానికి అవకాశం ఇవ్వడు అని పక్కా ప్రూవ్ అయ్యింది. నాకు ఒకసారి కాదు ఇది మూడోసారి. నాకు సిగ్గు లేదు.. ఫస్ట్ సీరియల్ కోసం పిలిస్తే అలాగే వెళ్లాను, అక్కడ కూడా ఇదే పంచాయతీ ఉంటే రిటర్న్ వచ్చేశాను. అలాగే సినిమాలో ఆఫర్ వస్తే వెళ్లాను.. సినిమాకి కూడా అదే రిపీట్ అయ్యింది. మళ్లీ రిటర్న్ వచ్చాను. ఇప్పుడు ఫోక్ సాంగ్ కోసమని ఒకడు పిలిచాడు. సరే కవర్ సాంగ్స్ అయినా చేద్దామని ఒప్పుకుని ఇక్కడికి వస్తే .. వాడు ఉదయం నుంచి కూర్చోబెట్టి, మగాడి బుద్ధి ఏంటనేది చూపించాడు. ప్రతివాడు చూసేది అవకాశం ఇస్తాడు, ఇవ్వడనేది కాదు అని ఆ అమ్మాయి చెప్పింది. ఖచ్చితంగా అమ్మాయిలకు 100కి 110 శాతం అవకాశాలు ఉన్నాయి. ఒక మగాడి పక్కన ఆడది పడుకుంటేనే అవకాశాలు ఇచ్చే పరిస్థితి ఉంది హైదరాబాద్‌లో. దయచేసి ఎవరూ గుడ్డిగా నమ్మి రాకండి, నన్ను తప్పుగా అనుకున్నా పర్లేదు. ఒక అమ్మాయి సినీ ఫీల్డ్‌లో సెటిల్ అయ్యిందంటే ఖచ్చితంగా ఒకడి దగ్గర పడుకునే సెటిలైందని పక్కగా నమ్మి చెబుతున్నా. ప్రతి ఒక్కడు ఆడదానిని వాడుకోవాలనే చూస్తాడు.. నాకు తెలిసి ఏ ఒక్క అమ్మాయి కూడా టాలెంట్‌తో ఎదిగిందంటే నేను ఒప్పుకోను. ప్రతివాడు లొంగదీసుకున్నవాడే.. ఎవడో ఒకడి దగ్గర పడుకునే పైకొచ్చింది. లేదంటే మాత్రం ఒక అమ్మాయికి ఆఫర్ రావాలంటే మాత్రం చాలా చాలా కష్టం. నా మీద ఎన్ని నెగిటివ్ కామెంట్స్ పెట్టినా ఓకే.. నా బాధ మీతో పంచుకుంటున్నాను అని ఆ యువతి వాపోయింది.

### విడుదలైన 'ది ప్యారడైజ్' టీజర్

టాలీవుడ్ హీరో నాని, దర్శకుడు శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్‌లో తెరకె క్కుతున్న 'ది ప్యారడైజ్' సినిమా నుంచి అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న టీజర్ విడుదలైంది. షూటింగ్ చివరి దశకు చేరుకున్న వేళ వచ్చిన ఈ టీజర్ సోషల్ మీడియాలో మంచి స్పందన అందుకుంటోంది. టీజర్‌లో నాని ఇప్పటివరకు కనిపించని మాస్ లుక్‌లో కనిపించారు. యాక్షన్ సన్నివేశాలు సినిమాపై అంచనాలను మరింత పెంచేలా ఉన్నాయి. చేతి నిండా బ్లేడ్లు పట్టుకుని కనిపించే సన్నివేశం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. 'దిష్టంతా పోవాలే' అంటూ నాని చెప్పిన డైలాగ్ అభిమానులను బాగా ఆకట్టుకుంటోంది. టీజర్‌కు అనిరుధ్ అందించిన నేపథ్య సంగీతం మరో హైలెట్‌గా నిలిచింది. ప్రతి యాక్షన్ సీన్‌కు తగ్గట్టుగా వచ్చిన బీజీఎం టీజర్‌కు మరింత బలం తీసుకొచ్చింది. విజువల్స్ కూడా ఆకట్టుకునేలా ఉన్నాయి. ఈ సినిమాలో నాని సరసన కాయాదు లోహర్ కథానాయికగా నటిస్తున్నారు. టీజర్‌కు వస్తున్న స్పందనతో సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి. 'ది ప్యారడైజ్' వచ్చే నెల 24న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది.

### బిగ్ బాస్'లోకి సాధనా నాయుడు!?

బిగ్గెస్ట్ రియాలిటీ షోగా పాపులర్ అయిన 'బిగ్ బాస్' ఇప్పుడు పదో వసంతంలోకి అడుగుపెడు తోంది. ఇప్పటికే తొమ్మిది సీజన్లను అత్యంత విజయవంతంగా పూర్తి చేసుకున్న ఈ రియా లిటీ షో, ఇప్పుడు 'బిగ్ బాస్ 10: దశావతారం' అనే ఆసక్తికరమైన కాన్సెప్ట్‌తో తెలుగు ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు ముస్తాబవు తోంది.ప్రతి సీజన్ లో సినిమా ప్రమోషన్స్, టాలీవుడ్ తారల సందడితో కోలాహలంగా మారే బిగ్ బాస్ వేదిక, ఈసారి పదింతల వినోదాన్ని పంచేందుకు సిద్ధమైంది. బిగ్ బాస్ 10కు సంబంధించి గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో ఎన్నో ఊహాగానాలు బయటకొస్తున్నాయి. ఈ క్రమంలోనే ఈ సారి బిగ్ బాస్ హౌస్ లోకి ఓ హాట్ లేడీ ఎంట్రీ ఇస్తున్నట్లు తెలుస్తోంది.ఆమె పేరు సాధనా నాయుడు. సోషల్ మీడియాలో తన ప్రత్యేకమైన కంటెంట్‌తో గుర్తింపు తెచ్చుకున్న ఇన్‌ఫ్లూయెన్సర్లలో ఈమె ఒకరు. ఫ్యాషన్, బ్యూటీ, లైఫ్‌స్టైల్, ట్రావెల్‌తో పాటు రోజువారీ జీవితానికి సంబంధించిన ఆసక్తికర మైన వీడియోలు, ఫోటోలు పంచుకుంటూ ఆమె సోషల్ మీడియాలో మంచి ఫాలోయింగ్‌ను సంపాదించుకున్న ఈ పిల్ల ఇన్‌స్టాగ్రామ్, యూట్యూబ్ వంటి వేదికల్లో సందడి చేస్తుంటుంది.

# మెట్టుగుట్టకు మహర్దశ





- రూ.6.98 కోట్లతో అభివృద్ధి పనులు
- ఆలయాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట
- మెట్టుగుట్ట అభివృద్ధికి రూ.6.98 కోట్లు ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ప్రత్యేక చొరవ
- అర్చకుడు విష్ణువర్ధన్‌చార్యులకు శాశ్వత ఉద్యోగ నియామక పత్రం అందజేసిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

**వర్ధన్నపేట ప్రతినిధి , ఆగస్టు 8 (తరంగాలు):** ఆలయాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్థికంగానే కాకుండా అన్ని విధాలుగా సహకరిస్తోందని వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు అన్నారు. మెట్టుగుట్ట శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో ఈ నెల 9, 10 తేదీల్లో నిర్వహించనున్న పవిత్రోత్సవాలకు ఆలయ చైర్మన్ రఘుచందర్, ఈఓ, అర్చకులు ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు చేతుల మీదుగా గత పదేళ్లుగా ఆలయంలో అర్చక సేవలు అందిస్తున్న పరశు రాం విష్ణువర్ధన్‌చార్యులకు శాశ్వత ఉద్యోగ నియామక పత్రాన్ని అందజేశారు.మెట్టుగుట్ట ఆలయ అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖలను పలుమార్లు కలిసి విన్నవించిన నేపథ్యంలో ఎమ్మెల్యే ప్రత్యేక చొరవతో ప్రస్తుతం రూ.6.98 కోట్ల విలువైన అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మెట్టుగుట్ట దేవస్థానం అభివృద్ధికి తనవంతు సంపూర్ణ సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అభివృద్ధి పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం దీప, ధూప, నైవేద్య పథకం ద్వారా ఆలయాలకు ఆర్థిక చేయూత అందిస్తోందన్నారు.గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా మెట్టుగుట్ట దేవస్థానం ఆశించిన స్థాయిలో అభివృద్ధికి నోచుకోలేదని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో ప్రస్తుతం అభివృద్ధి పనులు జరుగుతున్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు.అర్చకుడు విష్ణువర్ధన్‌చార్యులకు శాశ్వత ఉద్యోగం కల్పించేందుకు సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి కొండా సురేఖలను పలుమార్లు కలిసి విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. ఆయనకు శాశ్వత ఉద్యోగం లభించడం సంతోషకరమని ఎమ్మెల్యే అన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి కొండా సురేఖలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈఓ సత్యనారాయణ, అర్చకులు అభిలాష్ తదితరులు పాల్గొన్నారు..



# వివరాల సేకరణను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలి





- రాష్ట్ర జనగణన సంచాలకులు భారతి హోళ్లికేరి

వరంగల్ ప్రతినిధి, ఆగస్టు 7,తరంగాలు : జనగణన--2027 కార్యక్రమంలో భాగంగా జిల్లా జనగణన హ్యాండ్‌బుక్ తయారీకి అవసరమైన గ్రామ డైరెక్టరీ, పట్టణ డైరెక్టరీ వివరాల సేకరణను నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని రాష్ట్ర జనగణన సంచాలకులు భారతి హోళ్లికేరి అన్నారు.

శుక్రవారం హైదరాబాద్ నుండి ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర జన గణన సంచాలకులు మాట్లాడుతూ భారత ప్రభుత్వ రిజిస్ట్రార్ జనరల్, జనగణన కమిషనర్ కార్యాలయం- న్యూఢిల్లీ, తెలంగాణ రాష్ట్ర జనగణన సంచాలకుల కార్యాలయం మార్గదర్శకాల మేరకు జిల్లాల పరిధిలో అన్ని చార్జ్‌ల పరిధిలో ఫీల్డ్ ఫంక్షనరీలకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని ఈ శిక్షణల ద్వారా సమాచార సేకరణ, నమోదు ప్రక్రియలో ఏకరూపత, ఖచ్చితత్వం, నాణ్యతను నిర్ధారించేందుకు సమగ్ర అవగాహన కల్పించడమైనదని తెలిపారు.గ్రామాలు, పట్టణాలకు సంబంధించిన విద్య, ఆరోగ్యం, త్రాగునీటి సరఫరా, పారిశుద్ధ్యం, విద్యుత్, రహదారులు, రవాణా, బ్యాంకింగ్ సేవలు, పోస్టల్ సేవలు, వ్యవసాయం, మార్కెటింగ్ సౌకర్యాలు, సామాజిక, ఆర్థిక మౌలిక వసతులు, ప్రభుత్వ సేవలు తదితర అంశాలకు సంబంధించిన సమగ్ర సమాచారాన్ని సేకరించి జిల్లా జనగణన హ్యాండ్‌బుక్ వెబ్ పోర్టల్‌లో నమోదు చేసే విధానంపై క్షేత్ర సిబ్బందికి తగు శిక్షణ అందించాలని తెలిపారు.

చార్జ్ అధికారులు తమ పరిధిలోని ఫీల్డ్ ఫంక్షనరీలకు అవసరమైన సాంకేతిక సహకారం అందించడంతో పాటు, వివిధ శాఖల అధికారులతో సమన్వయం చేసుకొని ప్రతి గ్రామం, పట్టణానికి సంబంధించిన వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి నమోదు చేయాలని సూచించారు.నమోదయ్యే ప్రతి సమాచారం సంపూర్ణంగా, ఖచ్చితంగా, నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ఉండేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. హ్యాండ్ బుక్ పార్ట్ – ఎ లో గ్రామ, పట్టణ డైరెక్టరీలు, పార్ట్ – బి లో ప్రాథమిక గణన సారాంశం ఉంటాయని తెలిపారు.మొబైల్ యాప్, వెబ్ పోర్టల్, అవసరమైతే భౌతిక షెడ్యూల్ ద్వారా సమాచార సేకరణ జరుగుతుందని తెలిపారు. ఛార్జ్ అధికారుల బాధ్యతలు, ఫీల్డ్ సిబ్బంది నియామకం, యూజర్ ఐడీల సృష్టి, శిక్షణ నిర్వహణ, ఫీల్డ్ వర్క్ పర్యవేక్షణ, డేటా ధృవీకరణ, గౌరవ వేతనాల పంపిణీ, నిర్ణీత గడువులో పనుల పూర్తి వంటి అంశాలు పొందుపరచబడి ఉంటాయని, డేటా నాణ్యతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, గ్రామ/పట్టణ కోడ్లు సక్రమంగా నమోదు చేయాలని, తప్పనిసరి వివరాలన్నీ నమోదు చేయాలని, డూప్లికేట్ సమాచారం లేకుండా సంబంధిత శాఖల రికార్డులతో సరిపోలే విధంగా సమాచారాన్ని నమోదు చేయాలని తెలిపారు.డేటా భద్రత పరంగా యూజర్ ఐడీ, పాస్‌వర్డ్‌లను గోప్యంగా ఉంచాలని, అధికారిక యాప్, పోర్టల్ మాత్రమే ఉపయోగించాలని, అధికారిక సమాచారాన్ని సోషల్ మీడియా / వ్యక్తిగత మెసేజింగ్ ద్వారా పంచరాదని, పని పూర్తయిన వెంటనే లాగ్ అవుట్ చేయాలని తెలిపారు. అలాగే ఫీల్డ్ స్థాయిలో ఎదురయ్యే సమస్యల పరిష్కారం కోసం సహాయ వ్యవస్థ అందుబాటులో ఉంటుందని తెలిపారు.జిల్లా కలెక్టరేట్ వరంగల్ నుండి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొని ఈ విడియో కాన్ఫరెన్స్ ద్వారా ఇచ్చిన సూచనలను పాటిస్తామన్నారు. ఈ కారక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ జి సంధ్యారాణి, డీఆర్వో విజయలక్ష్మి మరియు సిపిఓ చంద్రకళవీడియో కాన్ఫరెన్స్ నుండి హాజరయ్యారు.